# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ


విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

అసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :300 (కాంప్లిమెంటరీ కాపీ) ఆదివారం14 జులై 2024 పేజీలు : 12

Digital Edition


## వైసిపి నేతలకు షర్మిల బహిరంగ సవాల్



ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:

పచ్చ కామర్లోడికి లోకం అంతా పచ్చగా కనిపిస్తుందనే సామెతలా ఉంది వైసిపి పార్టీ నేతల తీరు అని ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. సాక్షి పత్రికలో తల్లికి వందనం ఉత్తర్వులపై వచ్చిన వార్తకు చంద్రబాబు సమాధానం చెప్పాలని మేము అడిగితే ... బాబుకి కాంగ్రెస్ తోక పార్టీ అని ముడి పెట్టడం మీ అవగాహన రాహిత్యానికి నిదర్శనం. వైసిపి నేతలకు కళ్ళుండి, వినడానికి చెవులు ఉండి, విజ్ఞత కలిగిన వాళ్ళే అయితే... మేము చెప్పింది ఏంటో ఒకటికి 10 సార్లు వినాలి. తల్లికి వందనం జీవో 29 క్లారిటీ లేదని, సాక్షి రాసిన వార్తకి వివరణ ఇవ్వాలని, ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అందరికీ పథకం వర్తింప జేయాలని డిమాండ్ చేస్తే .. కూటమి ప్రభుత్వానికి కొమ్ము గాసినట్లు ఎలా అవుతుంది? మేము నిన్న ప్రెస్ మీట్ పెట్టి నిలదీశాం కాబట్టే 24 గంటలు దాటకుండా సర్కారు ప్రజలకు వివరణ ఇచ్చుకుంది. ప్రతిపక్షంగా తల్లుల పక్షాన మేము నిలబడితే కాంగ్రెస్ బాబుకి తోక పార్టీ ఎలా అవుతుంది? వైసిపి నేతలకు బహిరంగ సవాల్. 2019 ఎన్నికల కంటే ముందు జగన్ ఇంట్లో ఇద్దరు బిడ్డలకు ఇస్తామని చెప్పలేదా? ఆ ముక్క పట్టుకొని నేను రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం చేయలేదా? అది మీరు నిలబెట్టుకున్నారా? నిలువునా మోసం చేశారా? అది ప్రజలు మీకిచ్చిన తీర్పే చెప్తోంది. ఆ రోజు నా చేత ఊరూరా, ప్రతిచోటా ప్రచారం చేయించడం నిజం కాదా?నేను వైసీపీ కోసం బై బై బాబు కాంపెయిన్ చేయడం ఎంత నిజమో అమ్మ ఒడి కింద ఇద్దరు బిడ్డలకు 15000 రూపాయిలు చొప్పున, ప్రతి తల్లికి ఇస్తాం అని ప్రచారం చేయడం కూడా అంతే నిజం. మరి మీకు 15000 ప్రతిబిడ్డకు ఇచ్చే ఉద్దేశమే లేకపోతే నా చేత ఎందుకు అలా ప్రచారం చేయించారు? మీరు కూడా ఎందుకు కాంపెయిన్ చేశారు? సంపూర్ణ మద్యపాన నిషేధం చేస్తాం అని%ౌ% జలయజ్ఞం పూర్తి చేస్తాం అని%ౌ% ప్రత్యేక హెూదా సాధిస్తాం అని ఎందుకు కాంపెయిన్ చేయించారు? మీరు కూడా ఎందుకు కాంపెయిన్ చేశారు? బహిరంగ చర్చకు మీరు సిద్ధమా? అని అన్నారు.

## ఇంజినీరింగ్ కళాశాలలకు ప్రభుత్వం సహాయం

### సీఎం రేవంత్ రెడ్డి హామీ



ప్రజా గొంతుక న్యూస్ డెస్క్::

విద్యా సంవత్సరం నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు లేకుండా చూస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. జేఎన్టీయూలో ఏర్పాటు చేసిన 'నాణ్యమైన ఇంజినీరింగ్ విద్య' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇంజినీరింగ్ కళాశాలలకు సహాయం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. దేశంలో తొలిసారిగా ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీ అని.. జేఎన్టీయూ పరిధిలో కళాశాలలు నిర్వహిస్తోన్న సిబ్బందికి ప్రభుత్వ విధానం తెలియాలని అన్నారు. సర్కారు విధానాలు అందరికీ తెలిసేలా ప్రస్తుత కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా ఉద్యోగ నోటిఫికేషన్లు, జాబ్ క్యాలెండర్ గ్రూప్ %-% 1, పరీక్షల వాయిదాపై కీలక వ్యాఖ్యలు చేశారు.

## వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ ఇక డాక్టర్ ఎన్టీర్ వైద్య సేవా ట్రస్టు



ప్రజా గొంతుక న్యూస్ డెస్క్::

గతంలో మాదిరిగానే వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ పథకంకు వైస్సార్ పేరు పక్కన పెట్టి 'డాక్టర్ నందమూరి తారక రామారావు వైద్య సేవ' అనే పేరును పెడుతూ వైద్య, ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. టీ కృష్ణబాబు శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. గతంలో ఇదే పేరు ఉంటే వైకాపా అధికారంలోకి వచ్చాక 'డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ' అని పేరు మార్చింది.

## ప్రతి నియోజకవర్గానికి లగ్జరీ బస్సులు

## మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



ప్రజా గొంతుక నల్గొండ:

రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచుతున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. నల్గొండలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డితో కలిసి ఆయన నల్గొండ-హైదరాబాద్ మధ్య నాన్స్టాప్ ఏసీ, 3 డీలక్స్ బస్సులను నేడు ప్రారంభించారు.కొత్తగా 1000 బస్సులు కొన్నామని, మరో 1500 బస్సులకు ఆర్డర్ ఇచ్చినట్లు చెప్పారు. దసరా లోపు నల్గొండ జిల్లాకు 30 ఎక్స్ప్రెస్, 30 లగ్జరీ బస్సులు ఇస్తామని పేర్కొన్నారు.ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తున్నట్లు వివరించారు. ఆర్టీసీ ఉద్యోగులకు 21 శాతం డీఏ ఇచ్చామన్నారు. రూ.280 కోట్ల బకాయిల్లో రూ.80 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. మిగిలిన రూ.200 కోట్లను నెలాఖరులోగా చెల్లిస్తామని తెలిపారు. ఆర్టీసీలో 3,035 ఉద్యోగ నియామకాలు చేపట్టామన్నారు. ప్రతి నియోజకవర్గ కేంద్రం నుంచి లగ్జరీ బస్సులునడుపుతామన్నారు. అన్ని జిల్లా కేంద్రాల నుంచి ఏసీ బస్సులు ప్రారంభిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.ఇచ్చిన హామీ ప్రకారం మహాలక్ష్మి పథకం అమలు చేస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి తెలిపారు. త్వరలో నల్గొండ జిల్లాకు మరిన్ని బస్సులు తెస్తామన్నారు. కొత్త బస్సుల్లో నల్గొండకు 100 కేటాయించాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ తొమ్మిదవ వికెట్ డౌన్...



కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న శేరిలింగంపల్లి ఎమ్మెల్యే

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్బీ

శేరిలింగంపల్లి బీఆరెస్ ఎమ్మెల్యే అరికపూడి గాంధీ కాంగ్రెస్ పార్టీలో చేరారు. జూబ్లీహిల్స్ నివాసంలో కండువా కప్పి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యేతో పాటు సీఎం సమక్షంలో పలువురు కార్పొరేటర్లు, అనుచరులు కాంగ్రెస్ లో చేరారు.శేరిలింగంపల్లి కార్పొరేటర్ నాగేందర్ యాదవ్, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి, హైదర్ నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్, తదితరులు కాంగ్రెస్ లో చేరారు. ఇప్పటికే 8 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్లో చేరారు. అరికెపూడి గాంధీ కాంగ్రెస్ లో చేరికతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సంఖ్య ఎనిమిది నుంచి తొమ్మిదికి చేరింది.



## ఇండియా కూటమి భారీ విజయం



ప్రజా గొంతుక న్యూస్ డెస్క్

ఏడు రాష్ట్రాల్లో 13 అసెంబ్లీ స్థానాలకు జరిగినఉప ఎన్నికల్లో ఇండియా కూటమి భారీ విజయాన్ని అందుకుంది. ఏకంగా 10 స్థానాల్లో ఇండియా కూటమి విజయం సాధించగా.. కేవలం రెండు స్థానాల్లోనే ఎన్డీయే కూటమి విజయాన్ని అందుకుంది. మరో స్థానంలో ఇండిపెండెంట్ అభ్యర్థి విజయం సాధించారు.ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం నుంచే ఇండియా కూటమిఅభ్యర్థులు లీడింగ్లో కొనసాగారు. ఇక, బెంగాల్ తృణముల్‌కాంగ్రెస్ క్లీన్ స్వీప్ చేసింది. నాలుగు స్థానాల్లో ఉప ఎన్నికలుజరుగగా అన్ని స్థానాల్లో టీఎంసీ అభ్యర్థులు గెలుపొందారు.బెంగాల్లోని రాయిగంజ్ (కృష్ణ కల్యాణి), రణఘాట్ సౌత్(ముకుత్ మణి అధికారి), బాగ్ద (మధుపర్ణ ఠాకూర్),మాణిక్తలా(సప్తి పాండే) విజయం సాధించారు. ఇక్కడ బీజేపీకి గట్టి హిమాచల్ ప్రదేశ్లోని డెహ్రా, నలగారనియోజకవర్గాల్లో కాంగ్రెస్ విజయం సాధించగా.. హమీర్పూర్‌స్థానంలో బీజేపీ గెలుపొందింది.ఇక, మధ్యప్రదేశ్లోని అమర్వర అసెంబ్లీలో బీజేపీ అభ్యర్థి కమలేష్ ప్రతాప్ సింగ్ విజయం సాధించారు. పంజాబ్లోని జలంధర్ వెస్ట్ స్థానం నుంచి ఆమ్ ఆద్మీ అభ్యర్థి మోహిందర్ భగత్ విజయం అందుకున్నారు. తమిళనాడులోని విక్రవండి అసెంబ్లీ స్థానంలో డీఎంకే అభ్యర్థి అన్నియుర్ శివ ఘన విజయం సాధించారు. ఉత్తరాఖండ్లోని బద్రీనాథ్ (లాక్ పత్ సింగ్), మంగళూర్(క్వాజి మొహమ్మద్ నిజాముద్దిన్) కాంగ్రెస్ విజయభేరి మోగించింది. కాగా, బీహార్ లోని రూపౌలి స్థానంలో స్వతంత్ర అభ్యర్థి శంకర్ సింగ్ గెలుపొందడం ఆసక్తికరంగా మారింది. మొత్తంగా.. ఉప ఎన్నికల ఫలితాలు ఇండియా కూటమి బూస్ట్ ఇవ్వగా, ఎన్డీయే కూటమి కి షాకిచ్చాయి.

## అసెంబ్లీ కి కేసీఆర్ వస్తారు

మాజీ ఎంపీ వినోద్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:



కేసీఆర్ అసెంబ్లీ కి వస్తారని రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో మా పార్టీ చురుకైన పాత్ర పోషిస్తుందని మాజీ ఎంపీ వినోద్ కుమార్ అన్నారు. కేంద్రంలో ఈసారి బీజేపీ కి సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే మెజారిటీ రాలేదన్నారు. ఎన్డీయే కూటమి లో ఉన్న టీడీపీ భాగస్వామ్యం తో ప్రభుత్వం ఏర్పాటు అయిందని తెలిపారు. చంద్రబాబు నాయుడు ఈ మధ్య కేంద్ర పెద్దలను కలిసి కొన్ని విన్నపాలు చేశారని గుర్తుచేశారు. షెడ్యూల్ 13 లో ఉన్న అంశాలను ఆరు నెలల్లో పూర్తి చేయాలని హెచ్చరించారు అని వార్తలు వచ్చాయన్నారు. ఏపీ కి 65 వేల కోట్ల ఆయిల్ రిఫైనరీ సంస్థలు ఇస్తాం అని కేంద్రం హామీ ఇచ్చింది అని ప్రచారం జరుగుతోందని గుర్తుచేశారు. అదే షెడ్యూల్ 13 లో ఉన్న కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వట్లేదన్నారు.ఈ కోచ్ ఫ్యాక్టరీ కోసం వరంగల్ ప్రజలు నలభై ఏళ్ళు గా కొట్లాడుతున్నారని తెలిపారు. కేంద్రం ఎందుకు ఇవ్వడం లేదు చెప్పాలి? అని ప్రశ్నించారు. నిన్న జరిగిన బీజేపీ కార్యవర్గ సమావేశంలో ఈ అంశంపై అసలు మాట్లాడ లేదన్నారు. రాబోయే బడ్జెట్ లో కాజీపేట రైల్వే ఫ్యాక్టరి కి నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇక బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తొమ్మిది మంది కాంగ్రెస్ లో చేరికపై వినోద్ కుమార్ మండిపడ్డారు.

## ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్బకాయిలు కోసం ఉద్యమానికి సిద్ధం కండి.

ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి



తెలంగాణ విధ్యార్ధులకు పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయడంలో గత ప్రభుత్వం పూర్తిగానిర్లక్ష్యంగా వ్యవహరించిందని, ఇప్పటికైనా ఈ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వెంటనే ఫీజు రీయింబర్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ స్టాలిన్ ఒక ప్రకటనలో డిమాండ్చేశారు. వారు మాట్లాడుతూ, విధ్యార్థులకు ఇవ్వాల్సిన దాదాపు 7 కోట్ల పైగా బకాయిలున్నా యని, స్వరాష్ట్రంవస్తే నిధులు, నియామకాలు వస్తాయని విద్యార్థులు కోటి ఆశలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో విద్యార్ధులకు మొండి చేయి చూపడం చాలా అన్యాయమన్నారు. ఫీజు బకాయిలు సరిగా విడుదల చేయకపోవంతో కళాశాల యాజమాన్యాలు విధ్యార్థులను ఫీజులు కట్టాలని వేధిస్తున్న పరిస్థితి కనిపిస్తోందని, ఇప్పటికైనా ఈ కొత్త ప్రభుత్వం ఉన్నత విద్య పై ప్రత్యేక శ్రద్ధపెట్టాలని, విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి విద్యార్థులను అందుకోవాలన్నారు. పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు విడుదల చేయాలని తెలిపారు.

## సర్పంచ్ అభ్యర్థులు సూపర్ ఫాస్ట్..



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- సర్పంచ్ ఎలక్షన్ నోటిఫికేషన్ రాకముందే సర్పంచ్ అభ్యర్థులు బోనాల పండగను పునస్కరించుకొని అదే మంచి రోజు అని భావించి తాయిలాలకు తెర లేపినారు.బోనాల పండగ ఊరి పండుగ కావడంతో దొరికిందే తరువాయి అనుకొని సర్పంచ్ అభ్యర్థులు ప్రజలను ఇప్పటి నుంచే మచ్చిక చేసుకుంటున్నారు. సర్పంచ్ అభ్యర్థుల బరిలో నేనున్నానంటూ గుర్తించేందుకు ముందస్తు వ్యూహంగా బోనాల పండగ నుంచి తాయిలాలతో ప్రజలకు మేమున్నాం అంటూ చెప్పకనే చెబుతున్నారు. బోనాల పండగ పుణ్యమా అని అది కూడా ఊరి పండగ కావడంతో అందరూ ఒక్క దగ్గర ఉన్న తరుణంలో సర్పంచ్ అభ్యర్థి బరిలో నేనున్నాను అంటూ చెప్పకనే చెబుతున్నారు. ఈ సందర్భాలు ముందస్తుగా వచ్చే సర్పంచ్ ఎన్నికలకు పోటీలో ఉన్నాను అనే చెప్పేందుకు ప్రజలను ఇప్పటినుంచి మచ్చిక చేసుకుంటున్నారు. బోనాల్లో పాత నాయకులు, కొత్త నాయకులు, రాబోయే పోటీ చేసి సర్పంచ్ అభ్యర్థులు కలిసి బోనాల పండుగలో పాల్గొని ప్రజలలోకి నేను పోటీ చేస్తున్నానని ఒక సంకేతాన్నిస్తూ తాయిలాలకు చోటు ఇవ్వడంతో ఈయన సర్పంచి రేసులో ఉన్నాడు అని ఇట్టే అర్థమవుతుంది. సర్పంచ్ నోటిఫికేషన్ వెలువడక ముందే..రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్ ఎలక్షన్లు త్వరలోనే పూర్తి చేస్తాం అని స్వయానా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ లో జరిగిన సభలో బహిరంగంగానే చెప్పారు. ఇదే అదునుగా చేసుకొని సర్పంచ్ అభ్యర్థులు ఇప్పటినుండి ప్రజలకు చేరువై వారి నాడి పట్టుకొని ఆయా సంఘం వారితో మంతనాలు జరుపుతున్నారు. ఏదేమైనా నోటిఫికేషన్ వెలువడక ముందే అభ్యర్థులు తమ ప్రత్యర్థి బలాబలగాలు ముందస్తుగా అంచనా వేస్తున్నారు. ఇప్పటికే ఆయా సంఘాలతో టచ్ లో ఉంటున్న అభ్యర్థులు..సర్పంచ్ బరిలో ఉంటున్న అభ్యర్థులు ఆయా కుల సంఘాల అధ్యక్షులతో ఇదివరకే మంతనాలు జరుపుతూ కుల సంఘాల వారితో ఒప్పందాలు కుదుర్చుకునే పనిలో నిమగ్నమై ఉన్నారు. ఎవరి సంఘం వారు వారు అధ్యక్షులు ఏది చెబితే అది ఆ సంఘం సభ్యులందరూ వింటారని అవి తమకు అనువుగా మారి విజయ తీరానికి చేరుస్తాయని వారి ప్రగాఢ నమ్మకం. ఏదేమైనా సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువలకు ముందే అభ్యర్థులు ఇప్పటినుండే పావులు కలుపుతున్నారు. అయితే పాత వారు కొత్తవారిని ఎలా ఢీకొనాలి అనేది కోసం మెరుపుగా మారింది. ఎలక్షన్ నోటిఫికేషన్ విడుదలయ్యే వరకు సర్వత్ర ఉత్కంఠంగా మారింది.

## ఆల్ఫోర్స్ లో ఘనంగా మెహందీ వేడుకలు




ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:



హుజురాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మెహేంది వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులు వివిధ డిజైన్లలో మెహందీ పెట్టుకొని పెట్టుకొని ప్రదర్శించారు. మెహందీ పెట్టుకున్న విద్యార్థుల పిల్లల చేతులు ఎర్రబడి చూపర్లను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి హాజరైన ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ సంప్రదాయం పండుగలో మెహందీ పాత్ర చాలా ముఖ్యమైందని అన్నారు. మెహందీ లేకుండా మన భారత దేశంలో ఎలాంటి శుభకార్యాలు నిర్వహించుకోరని గుర్తు చేశారు.మన భారత దేశ ఆచారాలపై ఆసక్తిని పెంపొందించాలని ఉద్దేశంతో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులచే వివిధ డిజైన్లు పెట్టుకున్న మెహందీ మన సంస్కృతి సాంప్రదాయాలకు గుర్తు చేసే వేడుకలు చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినిలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలి. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజు నియంత్రణ చేయాలి ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలి డిమాండ్ చేస్తూ.. పి డి ఎస్ యు. పి వై ఎల్. బీడీఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కిషన్. శ్రీకాంత్.రాకేష్.నిరీక్షణ.కమిటీల ఆధ్వర్యంలో ఎమ్మార్వో. తాసిల్దార్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది.దీంట్లో భాగంగా పీవైఎల్ ప్రగతిశీల యువజన సంఘం. బీడీఎస్ఎఫ్. బహుజన డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కిషన్.ప్రభుత్వ పాఠశాల నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని తక్షణమే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు దుస్తులు అందించాలి మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచాలి నాణ్యత పాటించాలి ప్రభుత్వ పాఠశాలలో స్కావేంజర్ పోస్టులు భర్తీ చేయాలి ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలి కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజు నియంత్రణ చేయాలి ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలి డిమాండ్ చేస్తూ.పి డి ఎస్ యు. పి వై ఎల్. బీడీఎస్ఎఫ్. లేనిపక్షంలో. చలో.జులై 15 న. ముట్టడిస్తామని. బీడీఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి డిమాండ్ చేశారు.

## ప్రభుత్వం స్కాలర్షిప్ విడుదల చేయాలి



అప్పులు చేసి కళాశాల పీజులు కట్టాము కాబట్టి ప్రభుత్వం స్కాలర్షిప్ లు విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలిగత 4 సం. రాల నుంచి నిరుపేద విద్యార్థులు ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిపు బకాయిల కోసం ఎదురుచూపులుజిల్లా బి.ఎడ్,డి.ఎడ్ సంఘం సభ్యులు ఘంటసాల పెంటయ్య

కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్ : వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో జిల్లా బి.ఎడ్,డి.ఎడ్ సంఘం సభ్యులు ఘంటసాల పెంటయ్య పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రంలో గత 4 సం.రాల నుంచి నిరుపేద విద్యార్థులు ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిపులు రాలేక ఎదురుచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయలేక గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరించిందని మండిపడ్డారు. ఈ విషయంపైన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వెంటనే ఫీజు రీయింబర్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరినారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విధ్యార్థులకు ఇవ్వాల్సిన దాదాపు 7 కోట్ల పైగా బకాయిలున్నాయని, అన్నారు.స్వరాష్ట్రం వస్తే నిధులు, నియామకాలు వస్తాయని విద్యార్థులు కోటి ఆశలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో విద్యార్థులకు మొండి చేయి చూపడం చాలా విడ్డూరం అన్నారు.ఫీజు బకాయిలు సరిగా విడుదల చేయకపోవంతో కళాశాల యాజమాన్యాలు విధ్యార్థులను ఫీజులు కట్టాలని వేధిస్తున్న పరిస్థితి కనిపిస్తోందని తెలిపారు.ఇప్పటికైనా ఈ కొత్త ప్రభుత్వం ఉన్నత విద్య పై ప్రత్యేక శ్రద్ధపెట్టాలని విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి విద్యార్థులను అందుకోవాలన్నారు.ముఖ్యంగా పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు విడుదల చేయాలని తెలిపారు.లేని పక్షంలో రాస్తారాకోలు నిర్వహించి ప్రభుత్వంపై ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

## ట్రాన్స్ఫార్మర్ రిపేరింగ్ కేంద్రాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి.. మాటూరి బాలరాజు



వలిగొండ జులై 13 ప్రజాగొంతుక్క ప్రతినిధి

వలిగొండ మండలం 37 గ్రామపంచాయతీ లతో జిల్లాలోని అతిపెద్ద మండలం గా ఉండడంతోపాటు విద్యుత్,వ్యవసాయ మోటర్లపై ఆధారపడి వ్యవసాయాన్ని కొనసాగిస్తున్న మండల రైతాంగానికి ట్రాన్స్ఫార్మర్ రిపేరింగ్ కేంద్రం మండల కేంద్రంలో అందుబాటులో లేక భువనగిరి జిల్లా కేంద్రంతో పాటు రామన్నపేటకు ట్రాన్స్ఫార్మర్లను తీసుకెళ్లడానికి రైతాంగం తీవ్రంగా ఇబ్బందులు పడుతుందని వేలాది రూపాయల అదనపు భారాన్ని భరించాల్సి వస్తుందని వెంటనే వలిగొండలో స్థానిక సబ్స్టేషన్ యందు ట్రాన్స్ఫార్మర్ రిపేరింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు డిమాండ్ చేశారు శనివారం రోజున సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ట్రాన్స్ఫార్మర్స్ రిపేరింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రాన్స్ఫార్మర్ రిపేరింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని మండల ప్రజలు అనేక సంవత్సరాల నుండి కోరుతున్న ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు ఇప్పటికే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేకసార్లు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించామన్నారు గత ప్రభుత్వాలు ఏమాత్రం స్పందించలేదన్నారు ఇప్పటికైనా వెంటనే రాష్ట్రంలో అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం,స్థానిక ఎమ్మెల్యే స్పందించి వలిగొండ మండల కేంద్రంలో గల సబ్స్టేషన్ యందు ట్రాన్స్ఫార్మర్ రిపేరింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత రైతులకు కలుగుతున్న ఇబ్బందులను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శివర్గ సభ్యులు చీర్క శ్రీశైలం రెడ్డి,మెరుగు వెంకటేశం,మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య,కందడి సత్తిరెడ్డి, కవిడే సురేష్,దుబ్బ లింగం,నాయకులు దొడ్డి భిక్షపతి,రాదారపు మల్లేశం,జక్కా రాఘవరెడ్డి,బండమీది సుందరయ్య,చేగురి నర్సింహ,మాడుగుల వెంకటేశం,మందుల యాదయ్య,ఏటేల్లి నర్సింహ,మంగ పాండు,వేముల నాగరాజు,పోలేపల్లి స్వామి,బండమిది సత్తయ్య,జరుగుమల్ల శ్రీకాంత్,మైసోళ్ల నరేందర్, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు

## తీన్మార్ మల్లన్నను కలిసిన దుగ్గాల శ్యామల

భువనగిరి జులై 13 ప్రజా గొంతుక ప్రతినిధి



ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కలిసిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు దుగ్గాల శ్యామల. శనివారం మల్లన్న కలిసి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకుల గురించి ఉద్యమకారులకు ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వం వెంటనే 25వేల రూపాయల పెన్షన్ 250 గజాల ఇంటి స్థలం ఇచ్చి గౌరవించాలని ఆమె అన్నారు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ తీన్మార్.మల్లన్న ఉద్యమకారుల విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు

## మృతురాలు సత్తమ్మ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఆర్థిక సాయం



ప్రజా గొంతుక న్యూస్/ యాదాద్రి

ఆత్మకూరు (ఎం) మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బూడిద రాజు గారి తల్లి సత్తమ్మ గారు నిన్న సాయంత్రం మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న స్థానిక తాజ మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ గారు మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి గారు,బ్లాక్ కాంగ్రెస్ మాజీ అద్యక్షులు దిగోజు నర్సింహ చారి గారు మృతురాలు బూడిది సత్తమ్మ గారి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి అనంతరం ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య ఆదేశానుసారం తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ గారు వారి కుటుంబానికి 5000-/ రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, పిఎసిఎస్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి,గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నర్సయ్య,నాయకులు కట్టేకోల హన్మంతు, తండ శ్రీశైలం,నాగం లక్ష్మారెడ్డి,కొండపల్లి ముత్యాలు, బొబ్బలి అంజిరెడ్డి,బూడిద శేఖర్,ఉగ్గె నరేష్, తవిటీ రాజు, కొంగరి విద్యాసాగర్,తొండల అనిల్, దీగోజు సురేంద్రచారి,గట్టు రాజు,కోరే హరీష్ తదితరులు పాల్గొన్నారు...

## తీన్మార్ మల్లన్న కలిసిన డాక్టర్ చీమ శ్రీనివాస్

ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్
యాదాద్రి.భువనగిరి. జూలై 13 ప్రజా గొంతుక ప్రతినిధి..



ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపారు అలాగే ఉద్యమకారులకు ఇచ్చిన హామీ ప్రకారం 25 వేల రూపాయల పెన్షన్ 250 గజాల ఇంటి స్థలం ఇచ్చి గౌరవించాలని ఉద్యమకారులు ఇప్పటికే అనేకమంది చనిపోయారని మరికొంతమంది ఆర్థికంగా నష్టపోయి ఉన్నారని ఉద్యమకారుల విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఆయన అన్నారు సానుకూలంగా స్పందించిన తీన్మార్ మల్లన్న ఉద్యమకారుల విషయం ప్రభుత్వం దృష్టికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి వెళ్తానని అన్నారు

## పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన పోరెడ్డి మల్లారెడ్డి

ప్రజాగొంతుకన్యూస్/లింగాలఘణపురం:మండలంలోని వడ్డిచర్ల గ్రామానికి చెందిన కూటికంటి యాదగిరి శనివారం అనారోగ్యంతో మృతి చెందగా పోరెడ్డి మల్లారెడ్డి వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళుర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారితో పాటు గ్రామ శాఖ అధ్యక్షులు కోతి రాములు,మాజీ ఉపసర్పంచ్ చిటుకుల వెంకటేశ్వర్లు,యూత్ అధ్యక్షులు కానుగంటి సందీప్,సీనియర్ నాయకులు జోగు పరశు రాములు,పసునూరి ఉపేందర్,దయ్యాల అంజయ్య,సానిక మహేష్,కొంగరి స్వామి,దూసరి సోమ నరసయ్య,కానుగంటి కిష్టయ్య, బొత్త కింది కిష్టయ్య,కొంగరి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రుల్లో హెూమియో వైద్యం

ఫలితం ఇస్తున్న వైద్యం...ఆదరిస్తున్న ప్రజలు
బారులు తీరుతున్న ప్రజలు
ఉత్తమమైన సేవలు అందిస్తున్న ప్రభుత్వ హెూమియో కేంద్రం
డాక్టర్ ప్రవీణ్ సేవలు మరువలేనివి

ప్రజా గొంతుక న్యూస్ జూలై 13 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, (చంద్రుగొండ) అలోపతి వైద్యం చేయించుకుంటూదీర్ఘకాలికంగా మందులు వాడిన ఉపయోగాలు లేకపోవడ%శీ%, వాటిని దీర్ఘ కాలం వాడడం వల్ల దుష్ఫలితాలతో పాటు వ్యాధితో బాధపడుతూ అవస్థలు పడుతున్న వారికి సంజీవినిలాగ పనిచేస్తున్నది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనీ ప్రభుత్వ ఉచిత హెూమియో వైద్యశాలలో డాక్టర్ ప్రవీణ్ అందిస్తున్న హెూమియో సేవలకు జనం బారులు తీరుతున్నారు. రోజుకు సుమారు వంద నుంచి 140 మంది ఈ కేంద్రానికి వస్తున్నారంటే ప్రజల్లో వైద్యుడు ప్రవీణ్ , హెూమియో వైద్యం పట్ల పెరిగిన నమ్మకానికి నిదర్శనంగా మారింది ఈ హెూమియోకేంద్రంలో ఉచిత మందులను అందజేస్తున్నారు, అంతేకాకుండా సుదూర ప్రాంతాల నుండి ప్రజలు ఇక్కడికి వచ్చి వైద్య సేవలు పొందుతున్నారు అంటే అర్థం చేసుకోవచ్చు, వృద్ధులు మహిళలు చిన్నారులు వయోభేదం లింగం భేదం లేకుండా ఇక్కడికి వస్తున్న అందరికీ సేవల అందజేస్తున్నారు,ప్రతి సోమ మంగళ, శుక్రవారంరోజుల్లో వైద్యుడు ప్రవీణ్ అందుబాటులో ఉంటారు.డాక్టర్ ప్రవీణ్ సేవలు మరువలేనివి మర్చిపోలేని అంటున్నారు జనంచంద్రుగొండ లోని ప్రభుత్వ హెూమియో వైద్యశాలలో వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ ప్రవీణ్ సేవలు మర్చిపోలేనివి అని వైద్య సాయం పొందినందుకు వచ్చిన పేషెంట్ అంటున్నారు, వైద్యం కంటే ఆయన చెప్పే ధైర్యం, సమస్య వినే విధానంలోనే సగం జబ్బు నయం అవుతుందని అంతటి భరోసాని, ధైర్యాన్ని ఇస్తున్నాడని ఆయన ఇచ్చే మందులతో దీర్ఘకాలికంగా మేము పడ్డ ఇబ్బందులు దూరమయ్యాయి ఇలాంటి వైద్యుడు ఉండడం ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న అదృష్టమని ప్రజలంటున్నారు.బారులు తీరుతున్న జనంహెూమియో వైద్యశాలలో ప్రజలకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు వైద్య సేవలు అందుబాటులో ఉంటున్నాయి, హెూమియో వైద్యంలో గోల్డ్ మెడల్ సాధించిన వైద్యులు డాక్టర్ ప్రవీణ్ పర్యవేక్షణలో వైద్య సేవలను అందిస్తున్నారు దీర్ఘకాలికంగా వ్యాధులతో బాధపడుతూ అలోపతి వైద్యం కోసంవందల వేలు ఖర్చు పెట్టుకున్న ఉపశమనం లభించకపోవడం చివరి ప్రయత్నం గా ప్రజలు హెూమియోను ఆశ్రయించడం ఇక్కడ మంచి ఫలితాలు రావడంతో అందులో ఉచితంగా వైద్యం అందడంతో ప్రజలు బారులు తీరుతున్నారు. ఇక్కడ నెంబర్ తీసుకోవాలంటే ఉదయం 6:00 నుండి ప్రజలు వేచి ఉంటారంటే అర్థం చేసుకోవచ్చు ఎం తటి నమ్మకాన్ని కలిగి ఉన్నారు ప్రజలు అని చెప్పడానికి ఈ నిదర్శనం చాలు.వ్యాధికి శాశ్వత పరిష్కారంఅల్లోపతి వైద్యవిధానంలో వ్యాధి నుంచి సత్వర ఉపశమనం లభించగా హెూమియోపతిలో శాశ్వత పరిష్కారం లభిస్తుంది. అల్లోపతి వైద్యంలో రోగానికి వైద్యం చేస్తారు. ఈ వైద్యం ద్వారా సత్వర ఉపశమనం లభిస్తుంది. కానీ, శాశ్వత పరిష్కారం మాత్రం లభించదు. అల్లోపతి వైద్యంలో రోగాన్ని అణచివేసే యత్నం జరుగుతోంది తప్ప ఆ రోగానికి మూలమైనఇతర అంశాలను తొలగించే ప్రయత్నం జరగదు. అదే హెూమియోపతిలో వ్యక్తి మానసిక లక్షణాలను సైతం పరిగణనలోనికి తీసుకుంటారు. రోగం రావడానికిగల మూలాలను విశ్లేషించి ఔషధం ఇవ్వడం జరుగుతోంది. అల్లోపతి వైద్యంలో రోగ లక్షణాలను బట్టి మందులు రాస్తారు. హెూమియోలో రోగి మనస్తత్వం, స్వభావం, అలవాట్లు, అనుభూతులు, రాగద్వేషాలు, జీవితంలో జరిగిన ముఖ్య సంఘటనలతో సహా అన్నీ పరిగణనలోకి తీసుకొని తగిన మందు నిర్ధారిస్తారు. హెూమియో వైద్యులు రోగితో ఎక్కువ సమయం చర్చిస్తారు. ఈ సమయంలో రోగి బాధను వైద్యుడు ఆలకిస్తాడు. మనో ధైర్యాన్ని ఇస్తాడు. ఆ తరువాతే ఔషధం ఇస్తారు. ఇది రోగికి చాలా సంతృప్తి ఇస్తుంది. నమ్మకం ఏర్పడుతుంది. నమ్మకం లేనిదే ఏ ఔషధం కూడా పని చేయదు. దుష్ప్రభావాలు ఉండవుమానవ శరీరంలో అత్యున్నత కేంద్ర వ్యవస్థమెదడు. అందుచేత వైద్యం అనేది శరీరం నుంచి కాకుండా మనసు దగ్గర నుంచి ఆరంభించాలి అనేది హెూమియో సిద్ధాంతం. హెూమియోలో ఒక రోగానికి ఒక మందు అని కాకుండా రోగిని పూర్తిగా పరిశీలించిన తరువాత ఒకేవిధమైన సమస్యపై వెళ్లిన ఇద్దరు రోగులకు వేర్వేరు మందులు కూడా ఇచ్చే అవకాశాలు కూడా లేకపోలేదు. శస్త్రచికిత్స ప్రక్రియ తప్ప మిగిలిన అన్ని సాధారణ శారీరక, మానసిక, దీర్ఘకాలిక రుగ్మతలకు అన్నింటికీ ఇతర వైద్య విధానాలలో లేని వెసులుబాట్లు హెూమియో వైద్యంలో ఉన్నాయి. ఆధునిక అల్లోపతి వైద్యంలో ఒక జబ్బుకు ఒక మందు వేయడం వల్ల అది మరో స్థాయికి వెళ్లి మరో రుగ్మతకు కారణమవుతోంది. అయితే హెూమియో వైద్యంలో దీనికి ఆస్కారం లేద ఎందుకంటే ఈ మందులు ప్రకృతిలో దొరిం పదార్థాలతోటే తయారుచేస్తారు.హెూమియో మందులు జన్యుస్థాయికి వెద శరీరానికి సహజంగా ఉండే వ్యాధి నిర్మూలన శక్తిని ఉద్దీపన చేస్తాయి. అక్కడనిర్మూలన శక్తిని ఉద్దీపన చేస్తాయి. అక్కడ రోగ కారణాన్ని అంకురం నుంచి తొలగిస్తాయి. అంతేగాని అవి జబ్బును అణచవు. అందుకే హెూమియో మందుల వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవు





సయాటికతో బాధపడ్డ ఈ మందులు వాడిన తర్వాత ఉపశమనం లభించింది.... బరిగెల. మల్లీశ్వరి, గృహిణి, రుద్రంపూర్.

సయాటికతో కొన్ని సంవత్సరాలుగా బాధపడుతున్నారు గతంలో సింగరేణి హాస్పిటల్ లో ఇచ్చిన మందులు వాడినాను ప్రయోజనం లేదు ఇక్కడ డాక్టర్ గారు బాగా చూస్తున్నారు అంటే వచ్చాము మందులు వాడుతున్నాను చాలా మంచిగా పని చేస్తున్నాయి, డాక్టర్ గారు దేవుడు లాగా చూస్తున్నాడు మంచి మందులు ఇస్తున్నాడు సల్లంగా ఉండాలి సార్.

## ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం

## అందించాలి..ఆసుపత్రిలో డెలివరీల సంఖ్య పెంచాలి..

ప్రజా గొంతుక న్యూస్ /జమ్మికుంట టౌన్
ప్రతి నెల ఒకసారి ఆసుపత్రి తనిఖీ చేస్తా..
ఆసుపత్రికి స్టాఫ్ సమయానికి రావాలి.
నేరుగా ఆసుపత్రిలో పేషంట్ వద్దకు వెళ్లి వైద్యం అందుతుందా లేదా అని తెలుసుకున్న హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి






హుజురాబాద్: ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలనీ, ఆసుపత్రిలో డెలివరీల సంఖ్య పెంచాలనీ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం నియోజకవర్గంలోని కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులతో సమీక్ష నిర్వహించిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో నిరుపేద కుటుంబాలకు మెరుగైన వైద్యం అందించాలని ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ ఆసుపత్రులకు పెద్దపీట వేశారని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ అయిన ఆడబిడ్డకు మగ బిడ్డ పుడితే రూ.12000 ఆడబిడ్డ పుడితే 13000 తో పాటు కెసిఆర్ కిట్టును ఇవ్వడం జరిగిందన్నారు. కానీ ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ఇవ్వటం లేదని వాపోయారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే నిరుపేదలకు రోగులకు మెరుగైన వైద్యంతోపాటు ప్రభుత్వ ఆసుపత్రి పై నమ్మకం కలిగేలా వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతినెల 15 నుండి 20 డెలివరీ అయ్యేలా చూడాలని డాక్టర్స్ ని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గైకాలజిస్ట్ ఉన్నాడని గ్రామాల్లో ప్రజలకు తెలిసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రి పై అపనమ్మకం పోవాలంటే డాక్టర్లు తో పాటు ఆసుపత్రి స్టాఫ్ సమయానికి రావాలని లేకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి నెల ఒకసారి ఆకస్మిక తనిఖీ చేయడం జరుగుతుందని వారికి తెలియజేశారు. తనిఖీకి వచ్చినప్పుడు సమయానికి రాని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎక్కువ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చేది నిరుపేద కుటుంబాలకు చెందిన వారు కాబట్టి వచ్చిన రోగులకు మెరుగైన వైద్యం అందించి వారికి అన్ని సౌకర్యాలు కల్పించి వారి నమ్మకం కలిగించాలని కోరారు. డాక్టర్లకు ఆసుపత్రికి తన సహాయ సహకారాలు తన కృషి ఉంటుందని తెలిపారు. రాజకీయాలకతీతంగా నిరుపేదలకు వైద్యం అందించే విషయంలో రాజీ పడేది లేదని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. నేరుగా ఆసుపత్రిలో ఉన్న ప్రతి ఒక పేషంట్ వద్దకు వెళ్లి వైద్యం అందుతుందా లేదా అని వైద్య సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్య ఉంటే తన వద్దకు తెలియజేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, స్టాఫ్ పాల్గొన్నారు.

## రాయికల్ లైన్స్ క్లబ్ 12వ నూతన

## కార్యవర్గ ప్రమాణ స్వీకార మహెూత్సవం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రాయికల్

సేవ చేసేందుకు లయన్స్ క్లబ్ చక్కని వేదిక
సేవలను మరింత విస్తృత పరచాలి : లయన్స్ క్లబ్ వైస్ గవర్నర్ మోర బద్రేశం

నిరుపేదలకు సేవ చేయడానికి లయన్స్ క్లబ్ ఒక చక్కని వేదిక అని లయన్స్ క్లబ్ వైస్ గవర్నర్ మోర బద్రేశం అన్నారు.రాయికల్ లయన్స్ క్లబ్ 12వ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహెూత్సవం కార్యక్రమం రాయికల్ పట్టణంలోని ఆర్.ఆర్ గార్డెన్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్స్ క్లబ్ వైస్ గవర్నర్ మోర బద్రేశం,రీజియన్ చైర్ పర్సన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి హాజరై 2024 -25 సంవత్సర నూతన అధ్యక్షులుగా మచ్చ శేఖర్,ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్,కోశాధికారి కట్ల నర్సయ్య,ఉపాధ్యక్షులు శ్రీనివాస్,కుర్మా సుదర్శన్ రెడ్డి,కార్యవర్గ సభ్యులుగా దాసరి గంగాధర్,బొడగం అంజిరెడ్డి,బొమ్మకంటి నవీన్,సుధవేని మురళి, కొయ్యేడి మహిపాల్ రెడ్డి,పారిపెల్లి శివ ప్రసాద్ ప్రమాణస్వీకారం చేయించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత సంవత్సరం నిరుపేదల కోసం 59 సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు.సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగించడంలో ముందు వరుసలో ఉన్న రాయికల్ లయన్స్ క్లబ్ ఆ స్థానాన్ని సుస్థిర పరుచుకోవాలని సూచించారు.శుద్ధ నీటి కేంద్రం,బాడీ ఫ్రీజర్ లాంటి శాశ్వత సేవలతో పాటు భవిష్యత్తులో నిరుపేద ప్రజలకు ఉపయోగపడే మరిన్ని శాశ్వత సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు కంటి వైద్య శిబిరాలు,మొక్కల పెంపకం యొక్క ప్రాముఖ్యత,పర్యావరణ పరిరక్షణ,విద్యార్థులకు విద్య పట్ల ప్రోత్సాహం, విద్య ఉపకరణాల కల్పన,ఆరోగ్యం,నిరుపేదలకు ప్రోత్సాహం లాంటి సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు.అనంతరం నూతన అధ్యక్షులు మచ్చ శేఖర్ మాట్లాడుతూ క్లబ్ సభ్యుల సహకారంతో రాయికల్ పట్టణంతోపాటు మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలను చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు, జోన్ చైర్పర్సన్ గడ్డం శంకర్ రెడ్డి,ఎక్స్టెన్షన్ చైర్ పర్సన్ ఆడెపు మధు,గుంటుక చంద్రప్రకాశ్, ప్రవీణ్,మాజీ జోన్ చైర్పర్సన్ మ్యాకల రమేష్,బత్తిని భూమయ్య,కాటిపెల్లి రాంరెడ్డి, డాక్టర్ ఉదయ్ కుమార్,మాజీ అధ్యక్షులు ఆదిరెడ్డి,కోశాధికారి గంట్యాల ప్రవీణ్,ఎం జె ఎఫ్ సభ్యులు గంప ఆనందం,ఇందూరి గంగాధర్,క్లబ్ సభ్యులు వాసం స్వామి,వాసం ప్రసాద్,కట్కం కళ్యాణ్, కొత్తపెల్లి రంజిత్,ఆడెపు రాంప్రసాద్,నిమ్మల వెంకట్ రెడ్డి,జక్కుల చంద్రశేఖర్,ఎలిగేటి అనీల్,సామల్ల గోపాల్, బెక్కెం తిరుపతి, జిల్లాల సూర్యం రెడ్డి, సాంబారు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంజన్ కార్బన్ క్లీనింగ్ సెంటర్ ఏర్పాటు అభినందనీయం



మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: జిల్లాలోనే మొదటిసారిగా సూర్యాపేట పట్టణంలో జర్మనీ టెక్నాలజీతో కూడిన ఇంజన్ కార్బన్ క్లీనింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని మాజీ మంత్రి సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని నిర్మల హస్పిటల్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన భవ్య ఇంజన్ కార్బన్ క్లీనింగ్ సెంటర్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.నిత్యజీవితంలో భాగమైన వాహనాల ఇంజన్ సమస్యల పరిష్కారం కోసం నూతన టెక్నాలజీతో కూడిన ఇంజన్ కార్బన్ క్లీనింగ్ సెంటర్ ను వాహనదారులు వినియోగించుకోవాలని అన్నారు.దీంతో ఇంజన్ పనితీరు మెరుగుపడటంతో పాటు మైలేజ్, పికప్ పెరుగుతుందన్నారు.అనంతరం భవ్య ఇంజన్ కార్బన్ క్లీనింగ్ నిర్వాహకులు పోటు కిరణ్, పోటు అరుణ్ మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్, గ్యాస్ తో నడిచే వాహనాల ఇంజన్ ను ఓపెన్ చేయకుండా రిపేర్ చేయడం వల్ల పలు రకాల సమస్యలను ఎదుర్కోవలసి వస్తుందన్నారు.ఈ నూతన టెక్నాలజీతో ఇంజన్ లో కార్బన్స్ ను క్లీన్ చేసుకోవడం వాహనాల జీవితకాలం పెరుగుతుందని తెలిపారు.ఇంజన్ కార్బన్ క్లీనింగ్ వల్ల మైలేజ్, పికప్ పెరగడంతో పాటు ఇంజన్ సామర్థ్య పనితీరు మెరుగుపడుతుందన్నారు. ఇంజన్ యొక్క సౌండ్ వైబ్రేషన్స్, బ్లాక్ స్మోక్ తగ్గుతుందన్నారు.ఈ క్లీనింగ్ లో ఎలాంటి రసాయనాలు వాడకం ఉండదని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ కక్కిరేణి శ్రీనివాస్, కౌన్సిలర్ బైరు శైలేందర్, రెబల్ శ్రీను, పోలెబోయిన నరసయ్య యాదవ్, చింతమల్ల రమేష్, ఆలేటి మాణిక్యం, కోడి సైదులు యాదవ్, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, నరేందర్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న పనులతో పాటు నూతన పనులను త్వరలోనే చేపడుతాం



ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్...
ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి లోని కావ్య ఎవెన్యూ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శనివారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద ను కలిసి కాలనీలో నెలకొని ఉన్న భూగర్భ డ్రైనేజీ, నూతన రోడ్డు నిర్మాణ పనులపై వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ తో నిలిచిపోయిన పనులను త్వరితగతిన పూర్తిచేసి నూతనంగా చేపట్టవలసిన పనులపై వ్యయ ప్రణాళికలు రూపొందించి పనులకు శంకుస్థాపన త్వరలోనే చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ప్రసన్న బాబు, కోశాధికారి రామకృష్ణ, సంక్షేమ సంఘం సభ్యులు ప్రసాద్, శ్రీకాంత్, వి.ఎన్ చారి, ఎస్. మురళి, కె. మురళి, సరిత, సుదర్శన్ చారి తదితరులు పాల్గొన్నారు.

# పుష్పాలంకరణ వేడుకలోపాల్గొన్న నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి.మంద అశోక్



ఎర్రుపాలెం మండలం వెంకటాపురం గ్రామంలో ,ఇనుప నూరి ఆనందరావు మరియమ్మ ల కుమార్తె తేజస్విని ఓణీల వేడుక కు హాజరై చిన్నారిని ఆశీర్వదిస్తున్న నాయకులు. ఈ కార్యక్రమంలో ,తెలుగుదేశం ఎర్రుపాలెం మండల అధ్యక్షులు దోమందుల సామేలు తెలుగుదేశం జిల్లా నాయకులు కొర్లపాటి శ్రీనివాసరావు మండల కాంగ్రెస్ నాయకులు మేకల రమేష్ కుంపటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు

# అయ్యప్ప స్వామి దేవాలయ కార్యవర్గ ప్రమాణ స్వీకారం

## మహోత్సవ కార్యక్రమం



ప్రజా గొంతుక జూలై 13 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

ఈరోజు ఉదయం 10 గంటలకు అయ్యప్ప స్వామి దేవాలయ నూతన కార్యవర్గం గౌరవాధ్యక్షులు గురుస్వామి చిలువేరు చంద్రమౌళి అధ్యక్షతన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం నిర్వహించారు అనంతరం ఆలయ పూజారి గోవర్ధన చార్యులు చే ఆశీర్వచన కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం అధ్యక్షులు పెండ్కర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి కార్యవర్గ సమావేశంలో కార్యవర్గ సభ్యులందరూ పాల్గొంటూ సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి సోమ నరేందర్ కోశాధికారి చిలువేరు శ్రీనివాసులు ఉపాధ్యక్షులు బుడిగే రవీందర్ గౌడ్ రాచమల్ల వెంకటేశ్వర్లు(ఆర్ వి టి) నీలా రవి కుమార్ పగిడిమర్రి రఘురాములు నక్క వెంకటేష్ యాదవ్ గార్లపాటి ఎల్లయ్య నేలాంటి ధనంజయ బెజవాడ నరేందర్ కొత్త సుబ్బారావు కార్యవర్గ సభ్యులు సముద్రాల నరహరి జైపాల్ రెడ్డి మాధవరెడ్డి చీదెల వెంకటేశ్వర్లు నీల సంజీవ్ కుమార్ కృష్ణ గోవింద శేఖర్ గోపర్ల శీను చేరుపల్లి బాలరాజు పాంపాటి శ్రీధర్ నీలాంటి వెంకన్న వనం చంద్రమౌళి టీచర్ కర్నాటి పురుషోత్తం ముత్యాల రవి పులిజాల సన్నీ మహిళా సభ్యులు మాదిని సంధ్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కొంకి వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న జిల్లెల చిన్నారెడ్డి



గోపాల్ పేట:- మండల కేంద్రానికి చెందిన వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ డిపార్ట్మెంట్ చైర్మన్ కొంకి వెంకటేష్ కుమార్తె వివాహ వేడుకలకు తన రాజకీయ గురువు అయినటువంటి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి హాజరై ప్రియదర్శిని-రిషి కుమార్ నూతన వదువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకల్లో జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్,ప్రధాన కార్యదర్శి జిల్లెల ప్రవీణ్ మండల ఉపాధ్యక్షులు సుధాకర్ రావు, టౌను ఉపాధ్యక్షులు లక్ష్మణ్ నందిమల్ల యాదయ్య, భాస్కర్, విష్ణువర్ధన్ రెడ్డి,పెంటన్న, మెంటేపల్లి రాములు, జోగు శాంతన్న,మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్,జిల్లా వివిధ సంఘాల అధ్యక్షులు,మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది

# పూసర్ల రజనీకాంత్ 17వ వర్ధంతి సందర్భంగా

## నిరు పేద మహిళలకు చీరలను పంపిణీ చేసిన సాజిద్ ఖాన్





ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన పూసర్ల రజనీకాంత్ 17వ వర్ధంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్డు వద్ద స్వర్గీయ రజనీకాంత్ మిత్రుడు జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం నాయకులు సాజిద్ ఖాన్ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.అనంతరం సాజిద్ ఖాన్ ఆధ్వర్యంలో 17 మంది నిరుపేద మహిళలకు శనివారం చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవా దృక్పథాన్ని అలవరచుకోని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీవిద్య జ్యోతి కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు

# భారతీయ సాంప్రదాయ వస్త్రధారణకు పెట్టింది పేరు

## రామ్ రాజ్ కాటన్



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: భారతీయ సాంప్రదాయ వస్త్రధారణకు పెట్టింది పేరు రామ్ రాజ్ కాటన్ అని మాజీమంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి సూర్యాపేట జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన రామ్ రాజ్ కాటన్ నూతన షోరూమ్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రామ్ రాజ్ కాటన్ అందించే వస్త్రాలు భారతీయ సంస్కృతిని ప్రతిబింబిస్తాయని అన్నారు. రామ్ రాజ్ కాటన్ వస్త్రాల కొరకు చాలామంది హైదరాబాద్ వంటి మహానగరాలకు పని కట్టుకొని వెళుతుంటారని అన్నారు. అలాంటి వినియోగదారులకు దూరాభారాన్ని తగ్గించేందుకు సూర్యాపేటలోనే రామ్ రాజ్ కాటన్ బ్రాంచిని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అందుబాటు ధరల్లో నాణ్యమైన వస్త్రాలను అందించి వినియోగదారుల మన్ననలు పొందాలని యాజమాన్యానికి సూచించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన రామ్ రాజ్ కాటన్ నూతన షో రూమ్ ను పట్టణ,పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యెల్లె వెంకన్న,అనసూర్య, రామరాజు కాటన్ వస్త్ర దుకాణం చైర్మన్ కేఆర్, నాగరాజు, మేనేజర్ వెంకట్, మున్సిపల్ కౌన్సిలర్లు కక్కిరేణి శ్రీనివాస్, ఎలిమినేటి అభినయ్, కొండపల్లి నిఖిల దిలీప్ రెడ్డి, రాపర్తి శ్రీనివాస్, పోల గాని కవిత బాలు గౌడ్, వేములకొండ పద్మ, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, తదితరులు పాల్గొన్నారు


# ఘనంగా ' మధు ' జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక జూలై 13 డివిజన్ ప్రతినిధి సి రందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

దేవరకొండ శాసన సభ్యులు బాలు నాయక్ క్యాంపు కార్యాలయ టి సి (డి ఈ ఓ) ఎంట్రీ ఆపరేటర్ గా విధులు నిర్వర్తిస్తున్న మధు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని దేవరకొండ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు క్యాంపు ఆవరణంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కత్తిరించి శాలువాతో ఆయనను సన్మానించారు. అనంతరం యువజన కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ అనేక సుదూర ప్రాంతాల నుండి తమ పని మీద క్యాంపు కార్యాలనికి వచ్చే ప్రజలను ప్రేమతో పలకరించి తన వంతుగా వీలైన అన్ని పనులను పూర్తి చేసే గొప్ప మనసున్న మంచి మనిషని కొనియాడారు. భవిష్యత్తులో తన ఉద్యోగ అవకాశాలలో మరింత ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. భగవంతుడు తనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొర్ర రాంసింగ్ నాయక్, చింతకుంట్ల రాకేష్, ఎర్ర కృష్ణ జాంబవ్, వంగూరి వెంకటేష్, రాజు, మాజీ సర్పంచ్ శ్రీను నాయక్, కార్యాలయ సిబ్బంది అజయ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# నాగారి ప్రీతం కు గజమలతో ఘన సన్మానం



ప్రజా గొంతుక / చండూరు ప్రతినిధి నక్క సిరియాళ

ప్రజా గొంతుక / చండూరు : ఎస్సీ సెల్ డిపార్ట్మెంట్ స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ (ఎస్సీ కార్పొరేషన్) నాగారి ప్రీతంకు హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోనున్న తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ కార్పొరేషన్ కార్యాలయం లో బాధ్యతలు స్వీకరించిన అనంతరం నల్గొండ జిల్లా ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కురుపాటి గణేష్ గజమాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం గణేష్ మాట్లాడుతూ ప్రీతం అన్న ఇలాంటి మరేన్నో పదవులు స్వీకరించాలి అని, మన దళిత బిడ్డలను అభివృద్ధి పదంలో నడపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని,ప్రతి దళితునికి కార్పొరేషన్ ద్వారా న్యాయం చేస్తారని కోరుకుంటున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో పెరిక అంజయ్య, ఎస్సీ సెల్ ఉమ్మడి నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ బోడ స్వామి,బోడ ప్రభాకర్, ఎస్సీ సెల్ శాలిగౌరారం మండల్ అధ్యక్షులు పెరిమండ్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీమంతాలు



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో 30 మంది నిరుపేద మహిళలకు శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ని బాలాజీ ఫంక్షన్ హాల్లో నూతన పట్టు వస్త్రాలు సమర్పించి శ్రీమంతాలు నిర్వహించారు. ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని మహిళలందరికీ గోరింటాకు మహోత్సవ నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ గవర్నర్ రాచర్ల కమలాకర్, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు పసుపర్తి జ్యోతి మాట్లాడుతూ గర్భవతి అయిన మహిళలకు శ్రీమంతం వేడుక ఎంతో ఆనందం కలిగించడంతో పాటు పుట్టబోయే బిడ్డ ఆరోగ్యవంతంగా ఉంటుందని తెలిపారు. వాసవి వనీత క్లబ్ ఆధ్వర్యంలో గత ఆరు నెలలుగా ఎన్నో సేవా కార్యక్రమా లు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన పలువురు దాతలను సన్మానించారు. కోలాటాలు ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి నేషనల్ సెక్రటరీ పబ్బతి వేణుమాధవ్ ట్రెజరర్ కలకోట లక్ష్మయ్య జాయింట్ సెక్రెటరీ బిక్కు మల్ల కృష్ణ. ఐపిసి గుండా ఉపేందర్ వనిత క్లబ్ ఆర్ సి గు%శీ%డా సుధా మాధురి వాసవి క్లబ్ జెసి పసుపర్తి కృష్ణమూర్తి ఐపిసిలు తల్లాడ సోమన్న రాచకొండ శ్రీనివాస్ ఆర్సీలు మిరియాల వెంకటేశ్వర్లు మిట్టపల్లి రమేష్, బెల్దే శ్రీనివాస్ గునుగుంట్ల విద్యాసాగర్, వాసవి వనిత క్లబ్ సెక్రటరీ వెంపటి విజయ ట్రెజరర్ నల్లపాటి రమాదేవి ఫాస్ట్ ప్రెసిడెంట్లు, అన్ని క్లబ్బుల ప్రెసిడెంట్ సెక్రటరీ ట్రెజరర్లు,దాతలు, 500 మహిళలు పాల్గొన్నారు.




## నూతన గ్రామ కమిటీల ఎన్నిక



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి // చర్ల //

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలోని శ్రీ శ్రీనివాస ఫంక్షన్ హాల్ నందు కొప్పుల. రాంబాబు అధ్యక్షతన నూతన గ్రామ కమిటీల ఎన్నికల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు డర్ర. దామోదర్ హాజరయ్యారు. రాష్ట్ర కమిటీ సభ్యులు వివిధ గ్రామాల నుండి వచ్చినటువంటి పెద్దలు, యువకుల సమక్షంలో చర్ల మండల గ్రామ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. చర్ల మండల అధ్యక్షులుగా ఎర్రావుల. ప్రేమ్ కుమార్, ఉపాధ్యక్షులుగా బద్ది. శ్రీనివాస్, కార్యదర్శిగా గగ్గూరి. సాంబశివరావు, అధికార ప్రతినిధిగా ఎర్రం. రాంబాబు లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డర్ర. దామోదర్ మాట్లాడుతూ రాష్ట్రంలో వాడబలిజిలు ఆర్థికంగా, సామాజికంగా, విద్యా, వైద్య రంగాల్లో బాగా వెనుకబడి ఉన్నారనీ చెరువులు, కుంటల్లో చేప పిల్లల ఉత్పత్తి కొరకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయాలని ముందుగా యువకులు విద్యావంతులుగా సమాజంలో రాణించాలని కుల సర్టిఫికెట్లు, మత్స్య సొసైటీలో ప్రాతినిధ్యం ఉండాలని భవిష్యత్తు కర్తవ్యాలు నిర్ణయించుకొని వాడబలిజిల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు చింతూరి. వెంకట్రావు, తోట. మల్లికార్జునరావు, చింతూరి. గాంధీ, తోట ప్రశాంత్, బొల్లె. నరేష్, సంక పాప. గణపతి, పూజారి. వెంకటేశ్వర్లు, సుగంధం. రమేష్ కొప్పుల. మహేష్, గార. తిరుపతి, వాదం. సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ప్రారంభోత్సవం..

ప్రజా గొంతుక న్యూస్/ నిజాంపేట్/ తెలంగాణ క్రైమ్ బ్యూరో చీఫ్ పెల్లిమెల్లి సురేష్..





నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ వాసులు చరణ్, సుధాకర్, ప్రశాంత్ ల చాయ్ దునియా టీ స్టాల్ మరియు ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను ఓపెనింగ్ చేయుటకు ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ ఇంచార్జి కొలన్ హన్మంత్ మరియు నిజాంపేట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంగా శ్రీనివాసరావు, వరగాని వాసు, మామిళ్ళపల్లి శ్రీనివాస్, రామచంద్రనాయక్, దాసరి చందు, వర్మ రాజు, ప్రశాంత్, రామానాయుడు, సుబ్బారామిరెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

## మద్దెల సాయి గౌడ్ ని పరామర్శించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు తొర్ర విష్ణు

ప్రజా గొంతుక , యాదాద్రి ( ఆత్మకూర్)

బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ బావ మరిది మద్దెల సాయి గౌడ్ మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి సికింద్రాబాద్ లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మద్దెల సాయి గౌడ్ ని ప్రముఖ పారిశ్రామిక వేత్త , జిల్లా కాంగ్రెస్ నాయకులు తొర్ర విష్ణు పరామర్శించారు . సాయి గౌడ్ ఆరోగ్య పరిస్థితిని ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు .మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లని కోరారు . బీసు చందర్ గౌడ్ కి ధైర్యం చెప్పి మన గ్రామ దేవత సాగుబాయి మైసమ్మ తల్లి ఆశీర్వాదంతో సాయి గౌడ్ క్షేమంగా ఇంటికి రావాలని కోరుకున్నారు . ఈ కార్యక్రమంలో శ్రీసాయి సేవా సమితి అధ్యక్షురాలు బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ , సినీ హీరో బీసు రణధీర్ గౌడ్ , మద్దెల సాయి గౌడ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

## ఇంటర్నేషనల్ ఓమౌజయా యునైటెడ్ యంగ్ స్టార్స్ అసోసియేషన్ (ఐ.ఏ.యు.వై.ఏస్.ఏ) ఆధ్వర్యంలో అండర్-17 వ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభంలి

ప్రజాగొంతుక న్యూస్ // భీమాదేవరపల్లి





ఇంటర్నేషనల్ ఓమౌజయా యునైటెడ్ యంగ్ స్టార్స్ అసోసియేషన్ (ఐ.ఏ.యు.వై.ఏస్.ఏ) స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించే అండర్-17 క్రికెట్ టోర్నమెంట్, ముల్కనూర్ జిల్లా పరిషత్ పాఠశాల మైదానంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్‌లో భీమదేవర పల్లి మండలంలోని వివిధ గ్రామాలనుండి మొత్తం పది జట్లు పాల్గొంటున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంస్థ అధ్యక్షులు తిరుమల రిషి, ఏస్.ఆర్.టీ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మొగిలి విచ్చేశారు. ఈ టోర్నమెంట్‌కు ఎంపైర్లుగా స్టాలిన్, శ్రీను మరియు ప్రశాంత్ వ్యవహరించారు. ఈ సందర్భంగా తిరుమల రిషి మాట్లాడుతూ, పిల్లలలో ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించే విధంగా క్రీడలను మరియు ప్రతిభను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. విజేతలకు నగదు బహుమతిని మరియు ట్రోఫీని ఆదివారం నాడు జరిగే ఫైనల్ తర్వాత అందజేయడం జరుగుతుందని టోర్నమెంట్ నిర్వాహకులు హుస్సేన్ బాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్ టీం సభ్యులు వంశీ, ముల్

## తెలంగాణ రాష్ట్ర వాడబలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,చర్ల మండలం శ్రీ శ్రీనివాస కళ్యాణ మండపం ఫంక్షన్ హాల్ నందు తెలంగాణ రాష్ట్ర వాడబలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో చర్ల మండల కమిటీ మరియు గ్రామ కమిటీల నూతన కమిటీల ఎన్నికల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.కొప్పుల రాంబాబు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డర్ర దామోదర్ మాట్లాడుతూ వాడ బలిజ సంఘాన్ని బలోపేతం చేయాలని,మనమంతా ఆర్థికంగా,సామాజికంగా, రంగాల్లో వెనుకబడి ఉన్నామని,రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని తెలిపారు.అలాగే చెరువుల్లో చేప పిల్లల ఉత్పత్తి కొరకు ప్రభుత్వం పథకం అందేలా కృషి చేయాలని కోరారు.కుల సర్టిఫికెట్లు,మత్స్య సొసైటీలో ప్రాతినిధ్యం,ఉండాలని,భవిష్యత్తు వాడబలిజల అభివృద్ధికి కార్యచరణ పై చర్చించుకోవడం జరిగింది.వాడ బలిజ సంఘం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.అనంతరం రాష్ట్ర కమిటీ సభ్యులు మరియు వివిధ గ్రామాల పెద్దలు,యువకుల సమక్షంలో చర్ల మండల కమిటీ మరియు గ్రామ కమిటీలు ఎన్నుకోవడం జరిగింది.చర్ల మండల అధ్యక్షులు గా ఎర్రావుల ప్రేమ్,ఉపాధ్యాక్షులుగాబద్ది శ్రీనివాస్, కార్యదర్శిగా గగ్గూరి సాంబశివరావు, అధికారి ప్రతినిధి ఎర్రం రాంబాబు ముఖ్య సలహాదారుగా చింతూరు వినోద్ కే రాంబాబు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు డర్ర దామోదర్, గౌరవ అధ్యక్షులు చింతూరి వెంకట్రావు, ఉపాధ్యక్షులు గగ్గూరి రమణయ్య. చింతూరి వెంకట్రావ్,తోట మల్లికార్జున్ రావు,చింతూరి గాంధీ, తోట ప్రశాంత్, బొల్లె నరేష్,గార నాగార్జున,సుగంధం రమేష్,గార తిరుపతి వాదం సమ్మయ్య,కొప్పుల మహేష్,గణపతి తదితరులు పాల్గొన్నారు.



## మెగా ఉచిత సర్జికల్ ఆపరేషన్లు.. ముగిశాయి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అచ్చంపేట వంద పడకల ఏరియా ఆసుపత్రిలో వివిధ సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచిత సర్జికల్ ఆపరేషన్లను ఆస్పత్రి సూపర్డెంట్ ప్రభు ఇతర డాక్టర్లతో కలిసి విజయవంతంగా పూర్తిచేసి చరిత్ర సృష్టించామని ఎమ్మెల్యే డాక్టర్.వంశీకృష్ణ అన్నారు.ఆపరేషన్లు చేసిన అనంతరం ఎమ్మెల్యే 100 పడకల ఆసుపత్రిలో ఒక వీడియో రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు నెలల క్రితం ఎంత మందైనా పరవాలేదు, సంఖ్య ఎంతైనా తగ్గేదేలే అన్నట్టుగా అవసరమున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత సర్జికల్ ఆపరేషన్లు చేస్తామని ప్రకటించామన్నారు. అన్నట్టుగానే శనివారంతో 660 మందికి సర్జికల్ ఆపరేషన్ లు చేశామన్నారు. ఈ ప్రాంత ప్రజలకు తన ప్రధాన వృత్తి అయిన వైద్యం ద్వారా సీఎం రేవంత్ రెడ్డి సూచనలతో, అలాగే వైద్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చూపిన చొరవతో వైద్యం అందించడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు.అలాగే 100 మందికి ఆపరేషన్ చేసే ముందు అనస్తీషియా సహకరించకపోవడం వల్ల వారికి చేయలేదని, ఇతర సమస్యలు ఉన్న 200 మందికి హైదరాబాదుకు రిఫర్ చేయించి ఆపరేషన్లు చేయించామన్నారు. ఉచిత ఆపరేషన్ తో పాటు వారికి సరిపడా మందులు, రోగితో పాటు ఒక అటెండర్ కూడా భోజనం సదుపాయం కల్పించామన్నారు. ఆపరేషన్ కోసం సహకరించిన ఆస్పత్రి అటెండర్ నుంచి సూపర్డెంట్ వరకు ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే డాక్టర్.వంశీకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. ఆపరేషన్ చేసుకున్న వారికి చిన్న చిన్న సమస్యలు ఏమైనా ఉత్పన్నమైతే వాటిని భూతద్దంలో పెట్టి చూడకుండా అచ్చంపేట ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల సంప్రదించి తగిన సలహాలు, సూచనలు, జాగ్రత్తలు పాటించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ నెల 20న ఉచిత కార్డియాలజీ క్యాంపు..ఈ నెల 20న సీపీఎం ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ అనురాధ సహకారంతో హైదరాబాదులోని కేర్ ఆస్పత్రి సౌజన్యంతో ఉచితంగా కార్డియాలజీ క్యాంపును అచ్చంపేట ఏరియా వంద పడకల ఆసుపత్రిలో నిర్వహించనున్నారన్నారు. ఈ మేరకు ఆస్పత్రి సూపర్డెంట్ ప్రభు ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటారని, శనివారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఆపరేషన్లు చేస్తారని తెలిపారు. ప్రధానంగా నరాలు, గుండె, ఎముకలకు సంబంధించి అన్ని ఆపరేషన్లు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. గుండెకు సంబంధించి ఈసీజీ అనంతరం ఏదైనా సమస్య ఉత్పన్నమవుతుందని వైద్యులు నిర్ధారిస్తే అలాంటి వారికి ఆరోగ్య శ్రీ ద్వారా స్టంట్, ఇతర శస్త్ర చికిత్సలు చేసేందుకు తగిన ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహేష్, డాక్టర్ బాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో పెండింగ్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి



/సీపీఎం ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

ఇప్పటివరకు గత బీఆర్ఎస్ పరిపాలనలో స్థానికంగా గ్రామాలలో అనేక సమస్యలు పెండింగ్లో ఉన్నాయని పెండింగ్లో ఉన్న సమస్యలను వెంటనే స్పెషల్ అధికారులు పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పంతంగి, అంకిరెడ్డిగూడెం, ధర్మోజిగూడెం గ్రామాల్లో పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీల అభివృద్ధికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం నామమాత్రపు నిధులు కేటాయించి అభివృద్ధిని మరిచిపోయి పరిపాలన సాగించిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా పంతంగి గ్రామంలో 10 సంవత్సరాల కింద శంకుస్థాపన చేసిన ఎస్సీ కమ్యూనిటీ హాలు, అదేవిధంగా గత శాసనసభ్యులుగా ఉన్న కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రారంభించిన గౌడ సంఘం కమ్యూనిటీ హాలు, కూరగాయల మార్కెట్ యార్డు నేటికీ పూర్తి కాకుండా అసంపూర్తిగా ఉన్నాయని వాటిని వెంటనే ప్రారంభించి మనుగడ లోకి తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. అంకిరెడ్డి గూడెం గ్రామంలో 50 పైగా కుటుంబాలకు రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు లేక ఇండ్లు ఇండ్ల స్థలాలు లేక గుడిసెలు వేసుకుని పేదలు జీవనం సాగిస్తున్నారని వారు అన్నారు. ధర్మోజి గూడెం గ్రామంలో సిసి రోడ్డు వేయలేక ప్రజలు విష సర్పాలు ఇండ్లలోకి వచ్చి అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే స్థానికంగా ఉన్న సమస్యలను అధికారులు పరిష్కరించి గ్రామపంచాయతీలు అభివృద్ధి చేయాలని వారు అన్నారు. వీరితోపాటు జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీరిక సంజీవరెడ్డి, మండల కమిటీ సభ్యులు చీరిక అలివేలు, నాయకులు అంతటి అశోక్, రత్నం శ్రీకాంత్, మహేష్, యాదయ్య, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మధిర పట్టణం లో ప్రారంభం మైన పి వై ఎల్ రాష్ట్ర రాజకీయ తరగతులు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు







దేశమంటే మట్టి, మతం కాదు.. గోకినేపల్లి వెంకటేశ్వర రావు, ఎ.ఐ.పి.కె.ఎం.ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు.దేశమంటే మట్టి, మతంగా చూపించే పార్టీలు, ప్రజల మధ్య విభజన రాజకీయాలు చేస్తున్నాయని ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, సి.పి.ఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.వెంకటేశ్వర రావు అన్నారు. ప్రగతిశీల యువజన సంఘం (పి.వై.ఎల్) రాష్ట్ర రాజకీయ తరగతులు జూలై 13,14 తేదీలలో మధిర పట్టణంలో ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ఆయన ప్రారంభ ఉపన్యాసం చేశారు.దేశ జనాభాలో దాదాపు 35 శాతంగా ఉన్న యువతకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు చూపకుండా.. మద్యం, మతం, మాదక ద్రవ్యాల ఉచ్చులో బిగిస్తున్నారని, భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లాంటి దేశభక్తుల స్ఫూర్తితో సమాజం గురించి ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. తొలుత సంగం జెండా ఆవిష్కరణను పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు కేవస్ ప్రదీప్ ఆవిష్కరణ చేయగ, అమరవీల సంతాపాన్ని పి.వై.ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. అజయ్ ప్రవేశపెట్టగా సభ్యులు రెండు నిమిషాలు మౌనంతో సంతాపం ప్రకటించారు.శాస్త్రీయ విజ్ఞానం జీవన విధానంలో భాగం కావాలి ఎం . హన్మేష్ గ్రహాంతరాల్లో విహరించే విజ్ఞానం పెంపోదు తున్నా మనుషుల మధ్య మూఢచారాలు, అశాస్త్రీయ భావాలు అడ్డు గోడలుగా మారాయన్నారు పి.వై.ఎల్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఎం. హన్మేష్. పి.వై.ఎల్ రాష్ట్ర రాజకీయ తరగతులలో 'శాస్త్రీయ విజ్ఞానం ' అంశంపై ఆయన మాట్లాడారు. పి వై ఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈశ్వర్ అధ్యక్షత వహించారు. శాస్త్రీయ ఆలోచనలు మనిషి జీవన విధానంలో భాగం కావాలని, అందులో యువత పాత్ర కీలకమైనదని అభిప్రాయం వెలిబుచ్చారు. సమాజంలో గూడు కట్టుకున్న మూఢచారాలు మనుషుల మధ్య చిచ్చు పెట్టె శక్తులకు అనుకూలంగా మారుతున్నాయని, యువత వీటిపట్ల క్రియాశీలంగా ఉండి చైతన్య పెంపోందించాల్సిన భాధ్యత ఉందన్నారు.ఏ దేశంలో లేని కుల వ్యవస్థ భారత దేశ ప్రత్యేక లక్షణమన్నారు సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.జి. రాంచందర్. పి వై ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం రవికుమార్ అధ్యక్షత వహించగా కులం – మతం అంశంపై రామచందర్ మాట్లాడారు. నిచ్చెన మెట్ల లాంటి కుల వ్యవస్థ సమాజానికి పట్టిన చీడ లాంటిది అన్నారు. కులం పేరుతో మతం పేరుతో దేశం నిత్యం అణగారిన వర్గాలపై దాడులు జరుగుతున్నాయన్నారు. కుల మతాలు లేని సమాజం కోసం యువత పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.వై.ఎల్ రాష్ట్ర మాజీ కార్యదర్శి సి.వై పుల్లయ్య, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మధిర డివిజన్ కార్యదర్శి కంకణాల అర్జున్ రావు, పి.వై.ఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రతాప్, సహాయ కార్యదర్శి ఎన్.వి రాకేష్, కోశాధికారి వాసం బుచ్చిరాజు, జిల్లా అధ్యక్షులు ప్రేమ్ సింగ్, రాష్ట్ర కమిటీ సభ్యులు జె. భరత్, మందా సురేష్, కురుసా రామకృష్ణ, గణేష్, భూషణవేణి కృష్ణ, అనీష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన కమిటి భాద్యులకు నియామక పత్రాలు అందజేసిన నన్నూరి నర్సిరెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శని వారంరోజున చౌటుప్పల్ మండలంలోని వివిధ గ్రామాల కార్యవర్గాలు మరియు చౌటుప్పల మున్సిపల్ కమిటీ మరియు అనుబంధ సంస్థల అధ్యక్షులు, మండల కమిటీ వారలను జాతీయ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి నియామక పత్రాలను అందజేసినారు మరియు ఎన్నికైన అధ్యక్షులను కార్యవర్గాలను కుందార కృష్ణ చారి భువనగిరి పార్లమెంటు అధ్యక్షులు ప్రమాణ పత్రము చదివించడం జరిగినది. ఈ సమావేశమునకు సభాధ్యక్షులుగా మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు మండల అధ్యక్షులు శ్రీ బడుగు లక్ష్మయ్య అధ్యక్షతన జరిగినది ఈ సమావేశంలో నన్నూరి నర్సిరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ద్వారా శిక్షణ తీసుకున్న ఎంతో మంది వ్యక్తులు అన్ని వర్గాల నాయకులు ఎమ్మెల్యేలుగా ఎంపీలుగా రాష్ట్ర మంత్రులుగా కేంద్ర మంత్రులుగా చేసినటువంటి ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుంది తెలుగుదేశం పార్టీ వివిధ దేశాలలో గుర్తింపు తీసుకొచ్చిన మహా నాయకుడు చంద్రబాబు నాయుడు తెలంగాణ రాష్ట్రంలోనే మునుగోడునియోజకవర్గంలోని చౌటుప్పల్ మండలం నుండి జండాలను ఆవిష్కరించి గ్రామ శాఖల అధ్యక్షులు ఎంపిక చేసి పార్టీని బలోపేతం చేయుటకు స్వీకారం చుట్టిన బడుగు లక్ష్మయ్య ను ప్రత్యేకంగా అభినందించడం జరిగినది. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను నిలబెట్టి పార్టీకి పూర్వ వైభవం తెచ్చే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని విజ్ఞప్తి చేసినారు తెలుగుదేశం పార్టీలో ప్రతి నాయకునికి సముచిత స్థానం తీసుకొచ్చి బీసీలకు మహిళలకు రిజర్వేషన్ల ద్వారా ఎంతోమంది సర్పంచులుగా ఎంపీటీసీ సభ్యులుగా జెడ్పిటిసి సభ్యులుగా జిల్లా పరిషత్ చైర్మన్ గా చేసినటువంటి పార్టీ తెలుగుదేశం పార్టీ తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ ఈనాడు రాష్ట్రంలోనే తెలుగుదేశం ట్రస్టు ద్వారా ఎంతోమంది పేద విద్యార్థిని విద్యార్థులకు చదువుకునే అవకాశం కల్పించి ఎంతోమందిని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశం కల్పించినటువంటి ఘనత తెలుగుదేశం పార్టీ తెలుగుదేశం పార్టీతో పాటుగా ప్రజాసేవలో కూడా ప్రథమ స్థానంలో ఉంది అని కొనియాడారు అదేవిధంగా భువనగిరి పార్లమెంట్ అధ్యక్షులు కృష్ణమాచారి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖలు ఏ విధంగా పనిచేయాలి గ్రామ శాఖల ద్వారా వాటిని బలోపేతం చేసే విధంగా గ్రామాల అభివృద్ధి ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తూ గ్రామ శాఖ అధ్యక్షులు కార్యవర్గం మంచి పేరు తెచ్చుకొని ముందుకు వెళ్లాలని కోరినారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాపోలు నరసింహ మండల శాఖ ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేశం గౌడ్ ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్ గారు ఎద్ల రామిరెడ్డి చౌటుప్పల మున్సిపాలిటీ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్ కార్యదర్శి సిలివెరు రాజు మండల టిడిపి అధికార ప్రతినిధి పాశం రఘుపతి మండల కర్యనిర్వాహక కార్యదర్శి తడక కోటేశ్వర్ గారు ప్రచార కార్యదర్శి గోకినేని కృష్ణ తేజ మండల బీసీ సెల్ అధ్యక్షులు గోవిందా చారి మండల గీతాసెల్ అధ్యక్షులు కంచర్ల మారయ్య మహిళా మండల అధ్యక్షురాలు ఢిల్లీ కళమ్మ గుమ్మడి అంజి రెడ్డి యాట వెంకటేశం బొమ్మిరెడ్డి మల్లారెడ్డి గంగాపురం వెంకటేష్ బండారు శంకరయ్య చెరుకు అశోక్ మున్సిపల్ యువత అధ్యక్షులు బోదుల గణేష్ అన్ని గ్రామ శాఖల అధ్యక్షులు కార్యదర్శులు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొనినారు.

# దీక్షకుంట్ల గ్రామంలో మహిళా కమ్యూనిటీ హాల్ ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి





వరంగల్ జిల్లా నెక్కొండ మండలం ప్రతి మహిళా ఒక శక్తిగా ఎదగాలి ఎమ్మెల్యే దొంతి దిక్ష కుంట్ల గ్రామం లో మహిళా కమ్యూనిటీ హాల్ ప్రారంభించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మహిళా కమిటీ హాల్ ప్రారంభం అనంతరం మహిళా సంఘాలు గజమాలతో సత్కరించారు కమిటీ హాల్ మాకు ఎంతో సహాయపడుతుందని ఈ అవకాశాన్ని కల్పించిన ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా శక్తి పథకంలో భాగంగా ప్రతి మహిళా సంఘానికి 20 లక్షల రూపాయలు అందిస్తున్నట్లు వారు సమావేశంలో తెలిపారు మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ప్రతి మహిళా ఒక శక్తిగా ఏదగాలని మీకు కావలసిన సహాయ సహకారాలు సాకాలంలో అందిస్తామని తెలిపారు అదే విధంగా కమ్యూనిటీ హాల్ కి సంబంధించిన వాటర్ బోర్, ఫ్లోరింగ్ నిర్మిస్తామని హామీ ఇచ్చారుఈ కార్యక్రమంలో ,టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి , పెండం రామానందం , నెక్కొండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బక్కి అశోక్ , నర్సంపేట నెక్కొండ మార్కెట్ చైర్మన్లు పాలాయి శ్రీనివాస్ , రావుల హరీష్ రెడ్డి , మహిళా జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పర్వతమ్మ , నెక్కొండ పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ , బండి శివ కుమార్ , జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు , నెక్కొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్ , రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి , మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి , ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లావుద్య తిరుమల్ చౌహాన్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి , గరికపాటి హనుమంతరావు , ఈ దునూరి సాయి కృష్ణ , చల్ల పాపిరెడ్డి , ఈదునూరి ప్రభాకర్ , మెరుగు విజయ్ , ఓ బి సి మండల అధ్యక్షుడు మాదాటి శ్రీనివాస్ , యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బోడో ప్రవీణ్ , యూత్ కాంగ్రెస్ మండల నాయకులు చిన్నూరి కార్తీక్ , కొంగర దినేష్ , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి ప్రతి ఇంటిలో చెట్లను పెంచాలి

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి దీక్షకుంట్ల గ్రామంలోని గణేష్ విఘ్నేశ్వర సహాయక సహకార పొదుపు పరపతి మరియు మార్కెటింగ్ సంఘం మహిళా సంఘాల బిల్డింగు ను ప్రారంభోత్సవం చేశారు తనంతరం వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చేతుల మీదుగా వేప మొక్క నాటించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణా పరిరక్షణ కాపాడాలని కోరారు కొన్ని వందల మొక్కలు రాజకీయ నాయకులు అధికారులు ఎంతో మంది చేత మొక్కలు నాటించి వృక్షాలుగా చేస్తున్న స్వయంకృషికి ఎమ్మెల్యే సమ్మయ్యను అభినందించారు ఈ కార్యక్రమంలో ,ఎంపీడీవో వీరేశం, టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పులి నవీన్ గౌడ్, అధికారులు అనధికారులు పొదుపు సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు

## వార్త తరంగాలు చైర్మన్ విజయరాజు పుట్టినరోజు వేడుకలు

జ్యోతి అనాధ వృద్ధుల ఆశ్రమంలో చైర్మన్ విజయరాజు పుట్టినరోజు వేడుకలు
ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసిన జడ్పీ చైర్మన్ కంచర్ల



ప్రజా గొంతుక న్యూస్( ప్రతినిధి) జూలై 13/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వార్త తరంగాలు స్టాప్ రిపోర్టర్ రత్నకుమార్ ఆధ్వర్యంలో వార్త తరంగాలు చైర్మన్ విజయరాజు పుట్టినరోజు వేడుకలు కొత్తగూడెంలో ముత్తాబాయి మెమోరియల్ వాలంటరీ ఆర్గనైజేషన్ వారి శ్రీ జ్యోతి అనాధ వృద్ధుల వికలాంగుల ఆశ్రమం హెడ్ ఆఫీస్ ఏరియా చమాన్ బస్తి లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు పాల్గొని కేక్ కటింగ్ చేసి వృద్ధులకు వికలాంగులకు భోజనాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కడో ఉన్న చైర్మన్ పుట్టినరోజును ఇక్కడ అనాధల మధ్యల జరపడం చాలా సంతోషకరమైన విషయమని ఈ సందర్భంగా రత్నకుమార్ ని అభినందించిన జడ్పీ చైర్మన్. ప్రతి ఒక్క పుట్టినరోజు వేడుకలు వృద్ధాశ్రమాలలో అనాధాశ్రమాలలో నిర్వహించుకుంటే ఒకరోజు వారికి భోజనం పెట్టిన వారమవుతామని ఆ దీవెన ఎల్లకాలం మనకు మన తరాల వారికి ఉంటుందని వారు అన్నారు. కావున ప్రతి ఒక్కరూ మీ కుటుంబాలలో జరిగే పుట్టినరోజు పెళ్లిరోజు వేడుకలను వృద్ధాశ్రమం అనాధాశ్రమాలలో ఒక్క పూట భోజనం అందించి ఒక్క పూట వారితో గడిపి వారిని సంతోషపరచవలసిందిగా చైర్మన్ ప్రజలను కోరినారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గణేష్ కుక్కల శ్రీను జర్నలిస్ట్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తిని క్రీడాపర్తిగా మలిచేందుకు కృషి

వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి
వనపర్తి: ప్రజా గొంతుక



తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనరెడ్డి రాష్ట్రస్థాయిలో, ఎంఎల్ఏగా తాను నియోజకవర్గంలో క్రీడలకు కావలసిన అన్ని రకాల సౌకర్యాలను, సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు శనివారం హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి పదవి బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి ఆయన హాజరై శివసేన రెడ్డి ని సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి చిన్న వయసు నుంచి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తాను నిరంతరాయంగా కృషి చేస్తూ గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు చురుకైన పాత్ర పోషిస్తు నేడు తెలంగాణ రాష్ట్రంలోనే గౌరవప్రదమైన రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టడం ఎంతో గర్వకారమని ఆయన పేర్కొన్నారు

## చిన్నారుడీని ఆశీర్వదించిన.

## నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి నక్కల లింగారెడ్డి

నల్లగొండ జిల్లా:నాగార్జునసాగర్ నియోజకవర్గం.తిరుమలగిరి(సాగర్) మండలం,ఏల్లపురం తండాలో.తండా వాస్తవ్యులు.మాజీ తిరుమలగిరి(సాగర్) మండల నమస్తే తెలంగాణ రిపోర్టర్ మేఘావత్ సర్మన్ నాయక్ గారి కుమారుడు తారకరాం రాథోడ్ మొదటి పుట్టిన రోజు వేడుకలను హాజరై చిన్నరుడిని ఆశీర్వదించిననల్లగొండ శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ఎమ్మెల్సీ తో పాటు మాజీ ఎంపీపీలు అల్లి పెద్ది రాజు యాదవ్,చేన్ను అనురాధ సుందర్ రెడ్డి,మాజీ యం.పి.టి.సిలు దేవు నాయక్,అంజి యాదవ్, లాలు నాయక్,శంకర్ నాయక్,రావుల పాటి గురవయ్య,కళమ్మ,తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జన సంఘ్ వ్యవస్థాపకులు

## శ్యాం ప్రసాద్ జయంతి వేడుకలు.



వనపర్తి : ప్రజా గొంతుక

వనపర్తి పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో జాతీయ పార్టీ పిలుపు మెరకు శనివారం జన సంఘ్ వ్యవస్థాపకులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందు గా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వనపర్తి పట్టణంలోని 25 వార్డులో పట్టణ బీజేపీ అధ్యక్షులు బచ్చురాం , పట్టణ ప్రధాన కార్యదర్శి రాయన్న సాగర్ ల ఆధ్వరంలో మొక్కలు నాటారు . ఈ సందర్భంగా మాజీ జడ్పీ చైర్మన్ లోకనాథరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డిలు మాట్లాడుతూ అడవులు తరిగిపోతున్నాయన్నా రు. దీని వలన వాతావరణంలో ఉష్ణోగ్రతలు పెరుగుతూ వర్షపాతం తగ్గుతుందని వారు చెప్పారు. దీంతో కరువు ఛాయల నెలకుని మానవ జీవితమే అల్లకల్లోలం అయ్యే పరిస్థితి ఏర్పడుతుందని వారు తెలిపారు. ఈ లాంటి ప్రమాదం రాకుండా ఉండాలంటే ప్రకృతిని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని వారు గుర్తు చేశారు. అందుకోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని 25 వ వార్డు కాలనీ వాసులకు వారు అవగాహన కల్పించారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు శ్రీశైలం ప్రతి ఇంటికి చెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కుమారస్వామి, రామన్న గారి వెంకటేశ్వర రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, సుమిత్రమ్మ,ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శామ్యూల్, పట్టణ నాయకులు చిలుక లక్ష్మీనారాయణ ,కడమంచి శివ, జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ విజయ్ కుమార్ సాగర్, కార్యకర్తలు మరియు కాలనీవాసులు చంద్రుడు, జమున, అలివేలమ్మ, ఆనంద్ కుమార్, విజయ,నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## బీరు తాగుతున్నారా పురుగులు వస్తాయి జర జాగ్రత్త!





ఓ వైన్స్ లో లైట్ బీర్ లో పురుగు కలకలం
ప్రజా గొంతుక న్యూస్ /జమ్మికుంట టౌన్

హుజురాబాద్ పట్టణంలోని బ్రాండ్ షాపులో బీరు తాగుతున్నారా జరా చూసి తాగండి ఎందుకంటే ఆ బీర్ లో పురుగులు రావచ్చు జాగ్రత్త!? ఎందుకంటే శనివారం ఓ మద్యం ప్రియుడికి బీరులో పురుగు రాగా సగం తాగాక గమనించి ఒక్కసారిగా వాంతి చేసుకున్నాడు. వెంటనే ఆ బీరును పట్టుకెళ్ళి బ్రాండ్ షాపు కౌంటర్ పై చూపించగా సదరు షాపు నిర్వాహకుడు దాని బదులు వేరే మీరు ఇచ్చాడు. ఇంతవరకు బాగానే ఉన్నా ముందు భవిష్యత్తులో మద్యం ప్రియులకు మళ్లీ వీరులో పురుగులు రావాలి గ్యారెంటీ అయిందని పలువురు మద్యం ప్రియులు ఆందోళన చెందుతున్నారు. బాధితుల తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జమ్మికుంట మండలం కోరపల్లి -వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి చెందిన పుల్లూరి సంపత్ పని మీద హుజురాబాద్ కు వచ్చి తిరిగి స్వగ్రామం జమ్మికుంట వైపు వెళ్తుండగా పట్టణ శివారులోని అదే రోడ్లో గల ఓ వైన్స్ లో లైట్ బీర్ తీసుకొని తాగుతుండగా అందులో ఒక పురుగు వచ్చింది. దానిని గమనించిన సదరు వ్యక్తి వెంటనే వెళ్లి కౌంటర్ మీద వ్యక్తికి చూపించిగా వెంటనే అతను ఆ బీర్ తీసుకొని ఇంకో బీర్ ఇవ్వడం జరిగింది. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న విష పురుగులు బీర్ లలో వస్తున్నా దీనికి సంబందించిన అధికారులు పట్టించుకోక పోవడం చాలా బాధాకరమని, వెంటనే సంబంధిత ఎక్సైజ్ అధికారులు స్పందించి వైన్స్ పై తగిన చర్యలు తీసుకోవాలని బాధిత పుల్లూరి సంపత్ కోరారు. అలాగే సదరు బ్రాండ్ షాపులో ఉన్న మొత్తం బీర్ స్టాక్ ను క్షుణ్ణంగా పరిశీలంచాలని బాధితులు కోరుతున్నారు.

## సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకున్న ఎలిమినేటి జంగారెడ్డి

ప్రజా గొంతుక , యాదాద్రి ( ఆత్మకూర్)



యాదాద్రి జిల్లా మోట కొండూరు మండల ఉప సర్పంచ్ ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు ఎలిమినేటి జంగారెడ్డి మేడారం లో కొలువైన వన దేవతలు , కోరిన కోర్కెలు తీర్చే భక్తుల కొంగు బంగారం అయిన సమ్మక్క తల్లి , సారలమ్మ తల్లుల గద్దెలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా ఎలిమినేటి జంగారెడ్డి మాట్లాడుతూ ఎంతో పరమ పవిత్రమైన ఈ ప్రాంతంలో వెలిసిన సమ్మక్క తల్లిని , సారలమ్మ తల్లిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు . జంపన్న వాగులో స్నానాలు చేసి అమ్మ వార్ల గద్దెలను భక్తి శ్రద్ధలతో పూజిస్తే కోరిన కోర్కెలు నెరవేరుతాయని స్వచ్ఛం గల్ల తల్లులు సమ్మక్క , సారలమ్మ అని అన్నారు . నమ్మి కొలిస్తే వెంట నడిచే తల్లులను నిత్యం స్మరించుకోవాలని అన్నారు . ములుగు జిల్లాకి సమ్మక్క సారలమ్మ ములుగు జిల్లాగా నామకరణం చేసిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు .

## బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులకు ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్

బోనకల్ మండలం ఆళ్లపాడు కూరాకుల వెంకయ్య మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు గత కొన్ని సంవత్సరాలుగా ఉపాధ్యాయులుగా పనిచేసి బదిలీపై వేరే స్కూళ్లకు వెళుతున్న వారికి గ్రామ సర్పంచ్ మర్రి,తిరుపతి రావు, సామాజిక కార్యకర్త మరీదు బరకయ్య మరియు గ్రామ ప్రజలు, విద్యార్థుల సమక్షంలో ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేసి నారు .ఈ సందర్భంగా సర్పంచ్ మర్రి ,తిరుపతి రావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు గత కొన్ని సంవత్సరాలుగా ఈ స్కూలు యందు విద్యార్థులకు మంచి విద్యను అందించి మంచి క్రమశిక్షణతో విద్యార్థులను తీర్చిదిద్ది ఎంతోమందిని ఉన్నత చదువులకు పంపించారని వారి యొక్క సేవలు మరువలేనివని కొనియాడారు.



## పేకాట స్థావరం పై దాడి ఏడుగురిని

## పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు



ప్రజా గొంతుక పెద్దపల్లి :

పెద్దపల్లి జోన్ రామగుండం పోలీస్ స్టేషన్ పరిధి ప్రాంతంలో డబ్బులు పందెంగా పెట్టి పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్, ఎస్ఐ రవి ప్రసాద్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రాజేందర్, మహేందర్, కానిస్టేబుల్ ప్రకాష్, అఖిల్, మల్లేష్, రాజేందర్, సునీల్ లతో కలిసి రైడ్ చేయగా 07 గురు వ్యక్తులను పట్టుకోవడం మరో ఇద్దరు పారిపోవడం జరిగిందని పట్టుబడిన వారి వద్ద నుండి రూ.17,200 నగదు, 04 మొబైల్స్, 02 బైక్‌లు, 01 ఆటో ను స్వాధీనం చేసుకోవడం జరిగింది. పట్టుబడిన వ్యక్తులను మరియు స్వాధీనం చేసుకున్న నగదు, సెలఫోన్లు, ద్విచక్ర వాహనం, ఆటో మరియు పెకముక్కలను తదుపరి విచారణ నిమిత్తం రామగుండం పోలీస్ స్టేషన్ లో అప్పగించడం జరిగిందని తెలియజేశారు.

## స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ ను సన్మానించిన ఐక్య వేదిక నాయ కులు



వనపర్తి : ప్రజా గొంతుక

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన శివసేనారెడ్డి ని హైదరాబాదు గచ్చిబౌలి స్టేడియంలో శనివారం ఐక్య వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివసేనారెడ్డి కాంగ్రెస్ పార్టీలో అంచలంచెలుగా ఎదుగారన్నారు. గత ఐదు సంవత్సరాలలో తెలంగాణా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గా ఎన్నో పోరాటాలు చేసి కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠ కోసం కృషి చేశారని ఆయన చెప్పారు. పార్టీ అధిష్ఠానం నిర్ణయానికి వనపర్తి ఎంఎల్ఏ టికెట్ ను త్యజించి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఈ పదవి తో గౌరవం కల్పించినందుకు వనపర్తి జిల్లా తరుపున ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాబోవు కాలంలో వనపర్తికి ఇంకా కొన్ని పదవులు తెచ్చి వనపర్తి అభివృద్ధికి అందరూ సహకరించాల న్నారు.ఈ కార్యక్రమంలో శివకుమార్, నరేంద్ర ర్ గౌడ్. శివ శంకర్ యాదవ్ లు ఉన్నారు.

## తెలంగాణలో పింఛన్ రికవరీ

### తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం.!

ఆందోళనలో ఆసరా పింఛన్ లబ్ధిదారులు!
ప్రజా గొంతుక ఉమ్మడి కరీంనగర్ జిల్లా :

తెలంగాణలో పింఛన్ రికవరీ చేయడానికి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది.ఇందులో భాగంగా నిబంధనలకు విరుద్ధంగా ఆసరా పెన్షన్ పొందుతున్న లబ్ధిదారుల నుంచి పింఛన్ రికవరీ చేయాలని ఆదేశం. అనర్హుల జాబితాను సేకరించి అధికార యంత్రాంగానికి పంపిన ప్రభుత్వం...ఒక్క భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోనే 200 మంది ఆసరా లబ్ధిదారుల నుంచి పింఛన్ సొమ్ము రికవరీ చేయాలని ఆదేశం.. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది లబ్ధిదారులకు ఆసరా పథకం పేరిట పింఛన్ పంఫిణీ చేసిన గత ప్రభుత్వం.వృద్ధులకు,ఒంటరి మహిళలకు,చేనేత కార్మికులకు, గీత కార్మికులకు, బీడీ వర్కర్లకు ఆసరా కింద రూ. 2016, దివ్యాంగులకు రూ. 4,116 ఆర్థిక సాయం అందించిన గత ప్రభుత్వం..తాజాగా చేయూత పేరిట రాష్ట్ర వ్యాప్తంగా వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, కల్లు గీత, బీడీ, చేనేత కార్మికులు, ఫైలేరియా, డయాలసిస్ బాధితులకు 4,000, దివ్యాంగులకు 6000 పంపిణీ చేయాలన్న యోచనలో ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం..డైరెక్టరీ ఆఫ్ ట్రెజరీ అండ్ అకౌంటెట్స్ విభాగం నుంచి ప్రభుత్వ పెన్షన్ పొందుతున్న ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల వివరాలను సమగ్ర కుటుంబ సర్వే డేటాతో సరిపోల్చి చూసిన ప్రభుత్వం.. ప్రభుత్వం నుంచి పెన్షన్ రూపంలో లబ్ధిపొందుతూనే అదనంగా ఆసరా పింఛన్ పొందుతున్న లబ్ధిదారులను గుర్తించిన ప్రభుత్వం..సేకరించిన వివరాలను క్షేత్రస్థాయి యంత్రాంగానికి పంపి పింఛన్ రికవరీకి నోటీసులు జారీ చేయాలని ఆదేశం..నోటీస్ అందించిన ఏడు రోజుల్లో తీసుకున్న పింఛన్ మొత్తం చెల్లించాలని లేని పక్షంలో ప్రభుత్వం నుంచి పొందుతున్న అన్నిరకాల పెన్షన్లను నిలుపుదల చేయాలని ఆదేశం..కొత్తగూడెం మున్సిపాలిటీలో మొత్తం 42 మంది ఆసరా లబ్ధిదారులకు పెన్షన్ రికవరీ నోటీసులు జారీ..దాసరి మల్లమ్మ అనే వృద్ధురాలు గతంలో పొందిన 1,72,928 రూపాయల పింఛన్ సొమ్ము తిరిగి చెల్లాంచాలని నోటీస్ జారీ.ఇలా రెండు రకాలుగా ఫించన్ తీసుకుంటున్న వారిలో భయం మొదలైందనే చెప్పవచ్చు.

## ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియ వేగవంతం చేయాలి

ఉద్యమకారుడు
మారగోని శ్రీనివాస్ గౌడ్
వలిగొండ జులై 13 ప్రజా గొంతుక ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పనిచేసి కేసులపాలై జైలు.జీవితం గడిపిన ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియ వేగవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వలిగొండ మండల అధ్యక్షులు మారగోని.శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో వెంటనే ఝూర?ండ్ రాష్ట్రంలో అమలు చేసినట్లుగానే మన రాష్ట్రంలో కూడా తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు.ప్రక్రియ వేగవంతం చేసి గుర్తింపు కార్డులు ఇచ్చి ఆరు.గ్యారెంటీలో ఇచ్చిన ప్రకారంగా తెలంగాణ ఉద్యమకారులకు 25వేల రూపాయల పెన్షన్ 250 గజాలు ఇంటి స్థలం ఇచ్చి గౌరవించాలని ఆయన అన్నారు ఇప్పటికే అనేక మంది ఉద్యమకారులు కేసులపాలై ఆర్థికంగా నష్టపోయి కొంతమంది చనిపోయారని మరి కొంతమంది ఆర్థికంగా రోడ్డున పడ్డారని వెంటనే మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రకారంగా హామీలను అన్నింటిని అమలు చేయాలని ఆయన అన్నారు

## చేపలు వేటకు వెళ్లి యువకుడు మృతి

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్



బోనకల్ మండలం బోనకల్ గ్రామానికి చెందిన మరీదు లక్ష్మణ %ం/శీ% నారాయణ అనే యువకుడు స్థానిక పంచాయతీ కార్యాలయం లో మల్టి పర్పస్ వర్కరుగా విధులు నిర్వహిస్తుండేవాడు రెండవ శనివారం సెలవు కావడంతో ఉదయం ఆళ్లపాడు వెళ్లే దారిలో రైల్వే ట్రాక్ పక్కన ఉన్న మడుగులో చేపల వేటకు వల తీసుకోని వెళ్ళగా వల విసిరే క్రమంలో ప్రమాదవశాత్తు మడుగులో పడిపోయాడు.వల చిక్కుకోవడం వలన ఊపిరి ఆడక కేకలు వేయడం తో చుట్టుపక్కల చెల్లాల్లో పని చేసుకొనేవారు గమనించి కోన ఊపిరి తో కొట్టుకు లాడుతున్న లక్ష్మణ్ ను ఆసుపత్రి కి తరలిస్తుండగా మృతి చెందినట్లు సమాచారం జరిగిన సంఘటన పై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి పంచనామా నిమిత్తం మధిర ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు.

## హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో సాట్ కార్యాలయంల



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివ సేనా రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్,యూత్ కాంగ్రెస్ నాయకులు రఘు గౌడ్,ప్రభాకర్,ప్రకాష్ ,రాజు,శ్రీను తదితరులు.

## రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతు కన్ను మూసిన మహిళా



ప్రజాగొంతుక న్యూస్ జూలై 13 జవహర్ నగర్.

మేడ్చల్ జిల్లా, జవహర్ నగర్, గిరిప్రసాద్ నగర్ కాలనీ వాసి పి.సుజాత, వయస్సు:33 సం లు, రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రభుత్వ గాంధీ హాస్పిటల్స్ లో చికిత్స పొందుతు కన్ను మరణించింది, తన కుటుంబ సభ్యులు, భర్త పి.రవీంద్ర చారి, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు, ఆమె పార్థివా దేహాన్ని (సీపీఐ కాలనీ) గిరిప్రసాద్ నగర్ లోని తమ నివాస గృహాము వద్ద, కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, ఇరుగు పొరుగు, బస్తీవాసుల సందర్శనార్థం ఉంచారు, ఈ విషాద వార్త తెలిసిన వెంటనే సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యుడు రొయ్యల కృష్ణమూర్తి, పార్టీ నాయకులు, తదితరులు కలిసి సుజాత పార్థివా దేహం పైన పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు, నివాళ్లు అర్పించిన పార్టీ ప్రతినిధులు సిపిఐ గిరిప్రసాద్ నగర్ శాఖ కార్యదర్శి మోతే రాజేశ్వరి, ఏఐవైఎఫ్ జిల్లా నాయకుడు లక్ష్మణ్, పార్టీ నాయకులు కె.ఐలయ్య యాదవ్, డి.జంగయ్య యాదవ్, కె.కుమార్, సూర శ్రీనివాస్, ఆటో సురేష్, నాని, నర్సింహా, లావణ్య, మేస్త్రి వెంకటయ్య, అనసూయ, పి.పద్మ, నవనీత, లక్షి, లింగయ్య, ఎం.రాజేష్, ఎన్.వెంకటేష్ యాదవ్, తదితరులు నివాళ్లు అర్పించారు.

**నూతనంగా ఎమ్మెల్సీ గా నియమించబడిన గౌరవ మీర్ అలీ ఖాన్ (సియాసత్ ఉర్దూ దిన పత్రిక ఎడిటర్ )జనాగమకు విచ్చేసిన సందర్బంగా టీపీసీసీ సభ్యులు డా.లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం జనగామ జిల్లా గౌరవ అధ్యక్షులు లకావత్ కిరణ్ నాయక్,జిల్లా అధ్యక్షులు రాజేందర్ నాయక్ మరియు అడ్వకేట్ జమాల్ షరీఫ్ పాల్గొన్నారు.**

**ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:**



## ఏజెన్సీ ప్రాంతంలో సీజనల్ వ్యాధులు పై ప్రత్యేక దృష్టి :: రాష్ట్ర పంచాయతీ రాజ్ , గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు సీతక్క

ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్,ములుగు.



ములుగు జులై 13: ఏజెన్సీ ప్రాంతంలో సీజనల్ వ్యాధులు పై ప్రత్యేక దృష్టి తో ఐదు మారుమూల గ్రామాల కోసం రాష్ట్రంలోనే తొలి కంటైనర్ ఆసుపత్రి ( ఆరోగ్య ఉప కేంద్రం ) ను ఏర్పాటు చేసి ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారు. శనివారం తాడ్వాయి మండలం, పోచాపూర్ గ్రామాలలో లో ఏర్పాటు చేసిన, తొలి కంటైనర్ ఆసుపత్రి ( ఆరోగ్య ఉపకేంద్రం) ని మంత్రి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర , టి.ఎస్ , ఎస్పీ శబరీష్ , అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో గుట్టలపై ఐదు గ్రామాల ప్రజలు నివాసిస్తున్నారని , ఆరోగ్య సమస్యలు వస్తె అనేక ఇబ్బందులు పడుతున్నారని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ప్రత్యేక చొరవ తో రాష్ట్రంలోని తొలి కంటైనర్ ఆసుపత్రిని ఏర్పాటు చేశామని తెలిపారు. నాలుగు పడకల కోసం సుమారు రూ.7 లక్షల వ్యయంతో దీన్ని రూపొందింమని రెండు రోజుల క్రితం హైదరాబాదు నుంచి ప్రత్యేక వాహనంలో తీసుకొచ్చి పోచాపూర్ గ్రామం లో ఏర్పాటు చేశామని అన్నారు.ఈ కంటైనర్ ఆసుపత్రిలో అత్యవసర చికిత్స నిమిత్తం నాలుగు బెడ్స్ , మందులు ఏర్పాటు చేశామని ఒక ఏఎన్ఎం ఒక ఆశా కార్యకర్త విధులు నిర్వర్తిస్తారని పేర్కొన్నారు. అనంతరం మంత్రి అనసూయ సీతక్క , జిల్లా కలెక్టర్ పోచపూర్ లోని గురుకులం ను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క విద్యార్థులతో మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు, అందు తున్నాయా లేదా, అనే విషయాలను అడిగి తెలుసు కున్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని పిల్లలకు అందించే ఆహారంలో నాణ్యత పాటించాలని ఉపా ధ్యాయులకు సూచించారు.

# విద్యార్థులు వ్యవసాయం పై అవగాహన కలిగి ఉండాలి

# సెయింట్ మేరీస్ కరెస్పాండెంట్ శౌరెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్





మనదేశం ముఖ్యంగా వ్యవసాయ ఆధారిత దేశం అని, విద్యార్థులు విద్యార్థి దశ నుండే వ్యవసాయం పై అవగాహన కలిగి ఉంటే మున్ముందు ఎన్నో నూతన ఉత్పత్తులకు కారణ భూతులవుతారని సుల్తానాబాద్ సెయింట్ మేరీస్ కరెస్పాండెంట్ హెచ్ఎం ఫాదర్ కాసు శౌరెడ్డి పేర్కొన్నారు. సుల్తానాబాద్ మండలం ఐతరాజుపల్లి గ్రామంలోని పొలాలలో ఫాదర్ శౌరెడ్డి, ఉపాధ్యాయినిలు రజిత, జవేరియా ల ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యవసాయంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఒక రైతు వరి ధాన్యం పండించడానికి అవలంభించే పద్ధతులను స్వయంగా విద్యార్థులకు వివరిస్తూ వారితో పంటపొలాలలో పొలంపనులు చేయింస్తూ అవగా హనకల్పించారు. ఈ సందర్భంగా ఫాదర్ శౌరెడ్డి మాట్లాడుతూ రైతులు ప్రపంచానికి వెన్నెముక వంటివారని, రైతును రాజు అనేకంటే చక్రవర్తి అని సంభోధిస్తే సరైన పిలుపు అని అన్నారు. వ్యవసాయం చేస్తూ రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా ఆర్థిక ఇబ్బందులు, నీటి ఎద్దడి, చీడపీడలు అన్నారు. జూలై నెలలో వర్షాలు కురిసి నప్పుడు వంటలు వేస్తారని, వర్షాలు బాగా కురుస్తే పంటలు బాగా పండుతాయని లేని ఎడల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. వర్షానికి ప్రత్యామ్నాయంగా బోరుబావులు, కెనాల్ వాటర్, బావుల పైన ఆధారపడతారన్నారు. తమ పిల్లలను చదివించడంకోసం రైతులు పొల్లాల్లో పడుతున్న కష్టాలను కళ్లారా చూపించడం ముఖ్యఉ ద్దేశమన్నారు. అతేకాకుండా విద్యార్థులు చదువుల్లోడాక్టర్, ఇంజనీర్, లాయర్ అన్న అతికొద్ది కోర్సులనే కాకుండా వ్యవసాయం పై కూడా ఆసక్తి కలిగి ఉంటే మున్ముందు ప్రత్యామ్నాయ మార్గాలు – ఆలోచించి గొప్ప వ్యవసాయ సైంటిస్టుగా ఎదిగి రైతులకు అండగా నిలుస్తారన్న సదుద్దేశంతోనే నేటి కార్యక్రమం చేపట్టామని ఇందుకు సహకరించిన రైతులకు, ఉ పాధ్యాయినిలకు, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు.విద్యార్థిని శశికావ్య మాట్లాడుతూ, వ్యవసాయం అనేది మానవ నాగరికత, మనుగడకు అనేక లాభాలను కలిగి ఉన్నాయి. వ్యవసాయం అనేది రైతులకు వెన్నెముక మంటిది. రైతులే లేకుంటే మనమే లేము. రైతుల వల్లనే మనం బ్రతుకుతున్నాము. రాత్రనకా, పగలనక చాలా కష్టపడి రైతులు మనకొసం ఆహారధాన్యాలను పండిస్తున్నారు. అందుకే వారికి మనం ప్రత్యేక గౌరవం ఇవ్వాలి.విద్యార్థి సంజయ్ మాట్లాడుతూ,రైతులు ఒక పద్ధతిద్వారా మొక్కలను, జంతువులను పెంచి నిర్థిష్టమైన పద్దతిలో ఆహారాన్ని ఉత్పత్తి చేయడాన్నే వ్యవసాయం అటారు. రైతులు ఎంతో కష్టపడి మనకోసం లాభాపేక్షలేకుండా ఆహారాన్ని ఉత్పత్తి చేస్తున్నారు. భారత దేశంలోని సారవంతమైన భూముల్లో ఎన్నోరకాల వంటలు వండుతాయి. రైతులు పంటలు పండించడం ద్వారా ప్రపంచంలోనే ఆహారకొరత లేకుండా ఉంటుంది. రైతులు లేకపోతే దేశంలో ఆకలిఛావులతో మిగిలిపోతుంది. కాబట్టి వీలైనంతలో రైతులకు పంటలు పండించడంలో సహాయంచేయాలి.విద్యార్థి గౌరవ్ మాట్లాడుతూ,వ్యవసాయం అనేది దేశానికి వెన్నెముకవంటిది. మనదేశంలో మొట్టమొదటి స్థానాన్ని ఆక్రమించుకున్న ఉద్యోగం వ్యవసాయం. మన దేశంలో రబీ, ఖరీఫ్ అనే రెండు రకాల పంటలు వేస్తారు. చాలా ముఖ్యమైన పంటల్లో వరి, మొక్కజొన్న, గోదుమలు, చిరుధాన్యాలు. మొట్టమొదటిగా వ్యవసాయం అనేది దేశానికి వెన్నెముక వంటిది అన్నాము, దానికి కారణం ముఖ్యంగా రైతులు.ఈ సందర్భంగా ఐతరాజుపల్లె కు చెందిన రైతు మాట్లాడుతూ,వ్యవసాయమనేది చాలా కష్టసాధ్యమైన పని. వ్యవసాయం చేయాలంటే నీళ్లు, కరెంటు, కాలంసరిగా ఉండాలి. పంటబాగా పండాలంటే మందుబస్తాలు ఉండాలి, ఈ మధ్య మందుబస్తాల రెట్లు మండిపోతున్నాయి. ముఖ్యంగా సరిపడా పెట్టుబడికోసం డబ్బులు ఉండాలి. రైతుల కష్టాలు చిన్నారులు వడకుండా ఉండాలంటే ముఖ్యంగా చదువుకొని మంచి జాబ్ చేసుకోవడమే కాకుండా రైతులకు తమవంతుగా సహాయసహకారాలు అందించాలి.ఈ కార్యక్రమంలో పాఠశాల డ్రైవర్ తోటపల్లి సంతోష్, ఉపాధ్యాయినిలు ఎస్. రజిత, జవేరియా, రైతు సంపత్, లతోపాటు సుల్తానాబాద్ సెయింట్మేరీస్ పాఠశాలఎనిమిదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులు, రైతుకూలీలు తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న టీం జనగాం జిల్లా

## అధ్యక్షురాలిగా మంద సరిత



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

క్యూ న్యూస్ అధినేత తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర అధ్యక్షులు మాదం రజనీ కుమార్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భావన ఆదేశానుసారం జనగాం జిల్లా అధ్యక్షురాలిగా మంద సరిత ను శనివారం నియమించడం జరిగింది.మరియు పాలకుర్తి నియోజకవర్గం పాలకుర్తి మండల అధ్యక్షురాలిగా గుంటుక నవ్య ని చిట్యాల గ్రామం పెద్ద వంగర మండలం నుంచి నియమించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా జనగాం జిల్లా అధ్యక్షులు మంద దిలీప్,జనగాం జిల్లా ఉపాధ్యక్షులు కాసోజు బ్రహ్మచారి,పెద్దవంగర మండల అధ్యక్షుడు గరిగంటి నవీన్ మరియు టీం సభ్యులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు..!

## పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలి

### ప్రభుత్వానికి మద్యంపైన ఉన్న సోయి విద్యపై లేదు

### ప్రైవేట్ కళాశాలలో సర్టిఫికెట్లు ఇవ్వక ఇబ్బందులు

-ఉన్నత చదువులు చదవలేక మధ్యలోనే ఆపేస్తున్న విద్యార్థులు

బిఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా అధ్యక్షులు గద్దం పవన్



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలని

బిఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా అధ్యక్షులు గద్దం పవన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థుల విద్యపై కనీసం చిత్తశుద్ధి లేదని అన్నారు.ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి కనీసం ఒక్కసారి కూడా విద్య పట్ల మాట్లాడిన రోజు లేదన్నారు.పేద విద్యార్థుల స్కాలర్షిప్స్ పై ఆధారపడి చదువుతుంటే గత కొన్ని సంవత్సరాలుగా విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చెయ్యకపోవడంతో విద్యార్థుల చదువు అయిపోయినప్పటికీ సర్టిఫికెట్స్ తీసుకోలేక పై చదువులకు వెళ్లలేక మధ్యలో విద్య ఆపేయవలసిన పరిస్థితి చూస్తున్నామని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వానికి మద్యం పైన ఉన్న సోయి విద్యపై లేదన్నారు.ఇప్పటికైనా దాదాపు రూ. 7 వేల కోట్లు స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్ పెండింగ్లో ఉన్నాయని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ యొక్క సమస్యను పరిశీలించాలని అన్నారు.పెండింగ్లో ఉన్నటువంటి రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ ను వెంటనే విడుదల చేయాలని,లేనియెడల రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో విద్యార్థి నాయకులు అభి,సింహాద్రి,రాకేష్,సాయి,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# విష జ్వరం తో బాధపడుతున్న

## ప్రజలను పరామర్శించిన నల్ల.

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్

పెద్దపల్లి నియోజకవర్గం సుల్తానాబాద్ మండలం రేగడి మద్దికుంట, అల్లీపూర్ గ్రామస్థులు విష జ్వరాలతో బాధపడుతున్న తరుణంలో స్థానిక సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులను పరామర్శించి డి ఎం హెచ్ వో

తో మాట్లాడి వారి బాగోగులు చూడాలని గ్రామంలో పూర్తిస్థాయిలో శానిటేషన్ నిర్వహించాలని , ఆ గ్రామంలో మెడికల్ క్యాంప్ నిర్వహించాలని లేని పక్షాన రెండు రోజుల వ్యవధిలో తాను ప్రైవేట్ ఆసుపత్రి వారి సహకారంతో అదే గ్రామంలో మెడికల్ క్యాంప్ నిర్వహిస్తానని తెలియజేసిన పెద్దపల్లి బిఆర్ఎస్ లీడర్ నల్ల మనోహర్ రెడ్డి.



# బస్సు ప్రయాణికులతో

## ముచ్చటించిన డా. మల్లు రవి



### ప్రజా గొంతుక గోపాల్ పేట:

గోపాల్ పేట:- గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొంకి వెంకటేష్ కూతురు వివాహానికి ముఖ్యఅతిథిగా ఎంపీ మల్లురవి హాజరయ్యారు నూతన వధూవరులను ఆశీర్వదించారు బస్టాండులో ఆర్టీసీ బస్సును ఆపి బస్సులో ప్రయాణిస్తున్న మహిళలందరినీ పలకరించాడు ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు సౌకర్యం గురించి అడిగి తెలుసుకున్నారు భవిష్యత్తులో మహిళలందరికీ ఎన్నో పథకాలు సమకృషిస్తామని భవిష్యత్తులో మహిళా అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రభుత్వం తీసుకురానుందని చెప్పారు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వరున్నట్లు చెప్పారు ఆయనతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నార

# ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో

## గ్రామ సర్వే

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్

సుల్తానాబాద్ మండలం

అల్లిపూర్ గ్రామంలో జ్వరాలు ఎక్కువగా ఉన్నాయన్న సమాచారం మేరకు స్పందించిన వైద్య ఆరోగ్యశాఖ ఐదు టీములతో గ్రామంలో సర్వే నిర్వహించడం జరిగింది. ఇంటింటికి తిరిగి ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ , ఫీవర్ సర్వే నిర్వహింకారు. నీరు నిలువ ఉన్న ప్రదేశాలను గుర్తించి అక్కడ ఆయిల్ బాల్స్ , దోమలు ఎక్కువగా ఉన్న ప్రదేశాలను గుర్తించి అక్కడ ఫాగింగ్ చేశారు. సోమవారం రోజున గ్రామంలో ప్రత్యేక మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో డాక్టర్ ప్రమోద్ కుమార్, సీజనల్ వ్యాధుల ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధాకర్ రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ అనుదీప్, ఎంపీడీవో దివ్య దర్శన్ రావు ఎంపీఓ ఫయాజ్ అలీ, ఆరోగ్య శాఖ సూపర్వైజర్లు ఏఎన్ఎంలు గ్రామ పంచాయతీ సెక్రెటరీ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.





## విద్యార్థులకు సంపూర్ణమైన విద్యను అందించాలి

## రాష్ట్ర పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు సీతక్క

ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.

ములుగు జులై 13: విద్యా ర్థులకు సంపూర్ణమైన విద్యను అందించాలని, విద్యార్థులు విద్యతో పాటు సమాజంపై కూడా అవగాహన పెంచుకో వాలని, రాష్ట్ర పంచాయతీ రాజ్ , గ్రామీణ అభివృద్ధి , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.

శనివారం గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలో 135.00 లక్షల రూపాయల సమగ్ర శిక్ష నిధులతో నూతనంగా నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ తరగతి గదుల, వసతి భవనాన్ని రాష్ట్ర పంచాయతీ రాజ్ , గ్రామీణ అభివృద్ధి , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క , జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ , అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ లతో కలిసి ప్రారంభించారు.



ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులకు అన్ని ఏర్పాట్లు , సదుపాయాలు కల్పిస్తు న్నామని, పదవ తరగతి నుంచి కస్తూర్బా గాంధీ పాఠశాలలను అప్ గ్రేడ్ చేసి, ఇంటర్మీడియట్ విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి అవకాశా లను విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటూ, ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి చదువు ఒక్కటే మార్గమని విద్యార్దులకు సూచించారు.

ప్రతి టీచర్ ఒక విద్యార్థి అని నూతన పరిజ్ఞాన అంశాలను నేర్చునికొని విద్యార్దులకు బోధించాలని , టీచర్ ప్రవర్తన విద్యార్థుల పై ఉంటుంది కాబట్టి, టీచర్లు విద్యార్దులకు ఆదర్శప్రాయంగా నిలవాలని సూచించారు. విద్యార్దులను అనుమతి లేకుండా , బయటికి పంపకూడదని విద్యాలయ అధికారులను ఆదేశించారు.

గ్రౌండ్ లేవలింగ్ , బోర్స్ సమస్యలను త్వరలోనే త్వరలోనే పురస్కరిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో సత్యపాల్ రెడ్డి , జి సి డి వో రమాదేవి, గోవిందరావుపేట తహసిల్దార్ సృజన్ కుమార్ , కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల ఎస్ఓ వెంకటలక్ష్మి , ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# రోటు వెయిటర్ దొంగ అరెస్ట్

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్

వ్యవసాయ పనులకు వినియోగించే రోటు వెయిటర్ ను దొంగలించి పోలీసులకు అడ్డంగా దొరికిన మాజీ దొంగ. పోలీసుల కథనం ప్రకారం శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో సిఐ సుబ్బారెడ్డి వివరాలను వెల్లడించారు. ఓదెల మండలం కొలనూరు గ్రామానికి చెందిన జంగా తిరుపతి రెడ్డి పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో 10 ఎకరాల వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకొని అలాగే కొలనూరు లో 10 ఎకరాల భూమిని సాగు చేస్తూ జీవిస్తున్నాడని నిత్యం వ్యవసాయ పనులకు సుల్తానాబాద్ లో నివసిస్తూ తిరుపతిరెడ్డి రాకపోకలు సాగిస్తుండగా సుల్తానాబాద్ మండలం సుద్దాల గ్రామంలో తొగరి అశోక్ వ్యవసాయ భూమి వద్ద శక్తిమాన్ కంపెనీకి చెందిన లక్ష పదివేల రూపాయల రోట్ వెయిటర్ కనిపించడంతో దొంగ లించాలనే ఆలోచన రాగ కొత్తపల్లిలో ఉన్న తన ట్రాక్టర్ ను సుద్దాల గ్రామానికి తీసుకువచ్చి అశోక్ వ్యవసాయ పొలంలో ఉన్న రోటు వెయిటర్ ను ట్రాక్టర్ కు తగిలించుకొని వెళ్లాడని సీఐ వివరించారు. శనివారం పోలీసులు మండల కేంద్రంలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా ట్రాక్టర్ కు రోటు వెయిటర్ తగిలించుకొని వెళుతున్న తిరుపతిరెడ్డి అనుమాన స్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకొని విచారించి కేసు నమోదు చేసుకొని

చోరీకి పాల్పడినట్లు నిర్ధారణ కావడంతో రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు. తిరుపతి రెడ్డిని అదుపులోకి తీసుకునేందుకు కృషిచేసిన ఎస్ఐ లు శ్రవణ్ కుమార్, నరేష్, ఏఎస్ఐ తిరుపతి, కానిస్టేబుల్ రమేష్ లను సీఐ అభినందించారు.

